
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 21, ఆగష్టు 2025 | 16 పేజీలు



# గోదావరి.. ఉగ్రరూపం

## రెండవ ప్రమాద హెచ్చరిక జారీ

- వరద ముంపులో జాతీయ రహదారి
- అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్
- 48.1 అడుగులకు చేరిన ప్రవాహం
- వరద ఆందోళనలో ఏజెన్సీ

గోదావరి మహానది మరోసారి ఉగ్రరూపం దాల్చి, నదీ తీర ప్రాంతాల ప్రజలకు భయాందోళన కలిగిస్తోంది. బుధవారం ఉదయం 8.15 గంటలకు భద్రాచలం గోదావరి 43 అడుగులు చేరుకోగానే తొలి ప్రమాద హెచ్చరిక, రాత్రి 10.05 గంటలకు 48 అడుగులకు చేరుకోగానే రెండో ప్రమాద హెచ్చరిక భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి. పటేల్ జారీ చేశారు. ప్రస్తుతం రాత్రి 11.00 గంటలకు గోదావరి 48.30 అడుగుల ఎత్తులో 11,59,535 క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుంది. నేటి ఉదయానికి మూడవ ప్రమాద హెచ్చరికకు చేరవచ్చని అధికారులు అంచనావేస్తున్నారు. గోదావరి వరదలతో భద్రాచలంలోని స్నానఘాట్‌లు నీట మునిగాయి. కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్య టించి గోదావరి పరివాహక గ్రామాల్లో పరిస్థితు లను పరిశీలించారు. ఇదిలా ఉండగా గోదావరి ఎగువ ప్రాంతాలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టాన్ని పర్యవేక్షించారు.

భద్రాచలం, ప్రభాతవార్త ఆగస్టు 20:



2వ పేజీలో...



# పోస్ట్ బాక్స్‌కు.. ఇక సెలవు

## సెప్టెంబర్ 1 నుంచి లెటర్స్ రెడ్ బాక్స్ మాయం

ఇక సెలవు అంటున్న ఉత్తరాల ఎర్ర డబ్బా
దశాబ్దాలుగా విశ్వసనీయ సేవలు అందించిన భావోద్వేగాల నేస్తానికి వీడ్కోలు

**కొత్తగూడెం, ప్రభాతవార్త:** దశాబ్దాలుగా నిస్వార్థంగా... నిశ్శబ్దంగా... నిశ్చలంగా... విశ్వసనీయంగా సేవలు అందించిన భావోద్వేగాల నేస్తం ఇక కనిపించదు.... మన ముత్తాతలు, తాతలు, నాన్నల కాలం నాటినుంచి మన ఇళ్లకు దగ్గరలోనో, వీధి చివర్ల లోనో, పోస్ట్ ఆఫీస్ దగ్గర అభిమానంతో ఎదురు చూసిన నెచ్చెలి. ప్రేమలు ఆత్మీయతతో కూడిన వార్తలు మోసుకొస్తూ, తీసుకు వెళ్తూ సంధాన కర్తగా, సేవలు అందించిన స్నేహశీలి... ఆశల కబుర్లు మోసుకు వచ్చి మనస్సుల్లో సంతోషాలు పంచిన మిత్రుడు... నేను ఇక కనిపించను అంటే ఎలా ఉంటుందో ఊహించటం కష్టం.

2 లో..

# ప్రైవేట్ ఆసుపత్రులు గీత దాటితే చర్యలు తప్పవు



16వ పేజీలో...

కలెక్టర్ అనుదీప్

- ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి
- ఆరోగ్య శ్రీ, సీఎం రిలిఫ్ ఫండ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

- భూముల సర్వే పూర్తి చేసి భూ సేకరణ నోటిఫికేషన్ జారీ
- నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్

16లో...

## భద్రాచలంలో గోదావరి ఉగ్రరూపం

(మొదటి పేజీ తరువాయి..)

కాళేశ్వరం వద్ద గోదావరి 12.210 మీటర్లు చేరి ప్రమాదస్థాయి (13.460 మీటర్లు)కి దగ్గరగా ఉంది. త్రివేణి సంగమం వద్ద స్నాన ఘాట్‌లు మునిగిపోయాయి. మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.భద్రాద్రి గోదావరికి ఎగువన ఉన్న ప్రాజెక్టులు, బ్యారేజీల పరిస్థితి లక్ష్మీ ్మ (మేడిగడ్డ) బ్యారేజ్‌లో 85 గేట్లన్నీ ఎత్తి ఉంచడంతో 9.02 లక్షల క్యూసెక్కులు ఇన్ అవుట్ రికార్డు అయ్యాయి.శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ , కడెం ప్రాజెక్ట్, శ్రీపాద యెల్లంపల్లి ప్రాజెక్టుల భారీ ప్రవాహాలు స్వీకరిస్తున్నాయి.గోదావరి ఉపనదులన్నీ కురిసిన వర్షాల వల్ల ఉప్పొంగుతున్నాయి.

**వరదల నియంత్రణకు ప్రత్యేక ఏర్పాట్లు**

వరద నియంత్రణకు ఏర్పాట్లుకు భద్రాచలం ఐటిడిఏ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, 7995268352 నంబరుకు ప్రజలు సంప్రదించవచ్చు. అదేవిధంగా, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08743232444, 7981219425 నంబర్లను కూడా అందుబాటులో ఉంచారు.ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టి, తీర గ్రామాల్లోని ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది. అధికారుల మార్గదర్శకాల ప్రకారం ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**ముంపు ప్రాంత ప్రజల ఆందోళన**

గోదావరి పక్కన నివసిస్తున్న రైతులు, గిరిజన గ్రామాల ప్రజలు వరద ముప్పుతో భయాందోళన చెందుతున్నారు. పంటలు నీటమునిగే అవకాశం ఉండటంతో వ్యవసాయదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అనేక గ్రామాలు రాకపోకలు నిలిచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో గత వరదల పరిస్థితులను గుర్తు చేసుకుని ఆందోళన చెందుతున్నారు. భద్రాచలంలో గోదావరి 1986, 1996, 2006, 2013, 2022ల్లో పెద్ద ఎత్తున ఉగ్రరూపం దాల్చి భారీ నష్టాలు కలిగించింది. ఇప్పుడు మళ్లీ గోదావరి అదే భయాందోళనను మిగులుస్తోంది. అధికారులు ప్రజలను నదీ తీరానికి దగ్గరగా వెళ్లవద్దని, అత్యవసర పరిస్థితుల్లో సహాయక కేంద్రాలను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

**వరద పరిస్థితులపై మంత్రి పొంగులేటి సమీక్ష**

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్,ఎస్పీ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి వరదల వట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అధికారులు ప్రజలకు ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ఎవరూ అత్యవసరమైతే తప్ప నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్ళవద్దని విజ్ఞప్తి చేశారు. ముంపునకు గురయ్యే ప్రాంతాల ప్రజలను కాలనీ వాసులను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.

## పోస్టు బాక్సుకు... ఇక సెలవు...

(మొదటి పేజీ తరువాయి..)

అది తెలియని, చెప్పలేని బాధ.ఒకటా, రెండా చెప్పటానికి. సుదూర తీరాలలో ఉన్న బంధువులు, మిత్రులకు మన ఇంటిల్లిపాది విషయాలను మోసుకు వెళ్ళింది. అలాగే తీసుకు వచ్చింది. శుభ వార్తలు, పెళ్లి శుభా లేఖలు, పరీక్షా ఫలితాలు, ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగం వచ్చిందనే తియ్యని కబురు ఇలా ఎన్నో మోసిన సమ్మోహన పెట్ట ..ఎర్ర డబ్బా..కాదు కాదు..మన జీవనం కు లింకు లంకె కదా...ప్రేమికులకు హృదయ స్పందన... సరిహద్దు సైనికులకు తమ వారి నుంచి వచ్చే ఒక శ్వాస అయింది కదా. అప్పుడప్పుడు కన్నీటి వార్తలను కూడా దిగమింగి చేర్చింది.

**– దశాబ్దాలుగా విశ్వసనీయ సేవలు అందించిన భావోద్వేగాల నేస్తానికి వీడ్కోలు...**

ఒక్కసారి చేతి మునివేళ్ళతో తనలో జార విడిచిన తరువాత, తిరుగు సమాధానం వచ్చే వరకు వేచి చూడని వారు ఉండరు కదా...బాబూ.. వీధి మూలన ఉన్న డబ్బాలో ఈ ఉత్తరం కాస్త వేసి రామ్మా ..అల్లుడు దగ్గర నుంచి ఉత్తరం ఏమైనా వచ్చిందా...అబ్బాయి ఏమన్నా ఉత్తరం రాశాడా.. ఈ మాటలు పాత సినిమాల్లో నే వినిపిస్తాయి.కనిపిస్తాయి. అంతే కదా.ఇక ఆకాశవాణి, దూరదర్శన్, దిన, వార పత్రికలు అన్నీ తమ శ్రోతలు, ప్రేక్షకులు, పాఠకులకు కూడా జాబులు.. జవాబులు కార్యక్రమాలు.., శ్రోతల ఉత్తరాలు వంటి శీర్షికలకు పేర్లు మార్చుకోక తప్పదు మరి..కాలం మారి కార్డు, ఇన్లాండ్ లెటర్ ,కవర్ అన్నీ మాయం. ఇవి లేక పోతే ఇక అవి వేసే ఎర్ర డబ్బా అవసరం పోయింది. అంతే ఇప్పుడు ఈ డబ్బా మాయం. మనము మరచి పోవటం కష్టమే. ఎందుకంటే ఇది మన హృదయ స్పందనగా ఉండేది కదా...లోహపు పెట్టే కానీ మనిషి తనం నింపుకున్నది. పైగా అందరి కష్టసుఖాలు, సంతోషాలు, అభిప్రాయాలు అత్యంత గోప్యంగా మోసిన పెట్టె. మామూలిది కాదు.. కవుల కలాల్లో , సినిమాల్లో , సాహిత్యం లో భాగమైంది కదా. ఇక అన్నీ పోస్ట్ చేయని ఉత్తరాలే.

**– దశాబ్దాలుగా విశ్వసనీయ సేవలు అందించిన భావోద్వేగాల నేస్తానికి వీడ్కోలు..**

జీవన ప్రయాణంలో భాగమైన పెట్టె కదా... ఎలా మరచి పోగలం.. సాధ్యమా.. సెప్టెంబర్ ఒకటి నుంచి కంటికి కనిపించక పోవచ్చు కానీ మన తరం జీవించినంతా కాలం మన హృదయాల్లో మాత్రం పదిలం కదా.ఏ సృజన శీలి సృష్టించారో తెలియదు కానీ...చుక్క నీరు లోపలికి పోదు. గాలివాన కదపలేదు. కుంభవృష్టి అయినా, జోరు వర్షం అయినా, ముసురు పట్టినా, కొద్దిచెమ్మ కూడా తగల నివ్వదు. తల్లి సంక న చంటిపిల్లలు ను పెట్టుకుని కాపాడినట్టు చూస్తుంది. గాలికి బెదరదు.ఎగరదు. దానిలో కార్డు, ఇన్లాండ్ లెటర్, కవర్ వేయటం ఒక సరదా. వాటిని తీస్తున్నప్పుడు చూడటం అదో సరదా. వచ్చేనెల ... సెప్టెంబర్ 1 నుంచి లెటర్స్ రెడ్ బాక్స్ ఉండదన్న వార్త తెలిశాక కలిగిన దుఃఖం... మళ్లీ మరోసారి తలచుకోవాలి అనిపించింది... ఒక నిస్వార్థ సేవా తత్పరత, నిబద్ధత చూపించిన స్వయం సేవకుడు ఈ పోస్ట్ డబ్బా... అమర్ రహే.. అమర్ రహే...

# ఆటోమేటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ఆగస్టు 20 ప్రభాతవార్త తిప్పర్తి**

నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యాన్ని శుభ్రపరచేందుకుగాను జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు,పెద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం శుభ్రపరిచే ఆటోమేటిక్ యంత్రాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవిని ఆదేశించారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రం పనితీరును పరిశీలించారు. వానకాలం సీజన్లో దాన్యం కొనుగోలు కేంద్రాల తో పాటు, మార్కెట్ యార్డులకు పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నందున ఈ సీజన్ లో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు, పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు చేసేందుకుగాను ధాన్యం శుభ్రపరచే ఆటోమేటిక్ యంత్రాలు బాగా ఉపయోగపడుతున్నందున జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు, సౌకర్యాలు ఉన్న పెద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వీటిని ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకుగాను తక్షణమే ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం శుభ్రపరిచే ఆటోమేటిక్ యంత్రం పనితీరును పరిశీలిస్తూ మూడు గంటల వరకు పనిచేస్తే ఖర్చయ్యే విద్యుత్తు, అలాగే సగం దినం, రోజు మొత్తం పని చేస్తే ఎన్ని యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుందో వివరాలు సమర్పించాలని కోరారు. సాధ్యమైనంతవరకు ఈ సీజన్ నుండే జిల్లా వ్యాప్తంగా వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియాపై మాట్లాడుతూ యూరియా కొరతను దృష్టిలో ఉంచుకొని ఎవరు ఎక్కువ మొత్తంలో యూరియాను నిలువ చేసుకోవద్దని, ముఖ్యంగా పెద్ద రైతులు యూరియా విషయంలో సహకరించాలని, అందరికీ యూరియా అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు యూరియా నిల్వలను నియంత్రిస్తూ అవసరమైన రైతులకు అవసరమున్నంత మేర పంపిణీ చేయడం జరుగుతున్నదని, ఈ విషయంలో పూర్తిగా రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అదే సమయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు, పెద్ద రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు సహకరించి యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ఉన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలి

**హౌసింగ్ శాఖ జిల్లా పిడి అజయ్ సింగ్**

**రాజపేట, ఆగస్టు 20 ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో మరింత వేగవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి ఎల్. విజయ్ సింగ్ తెలిపారు. బుధవారం రాజపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఏఈ కోటయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ లకు తగు సూచనలు ఇచ్చారు. బిల్లు మంజూరి కోసం ప్రతి బుధవారం వరకు తీసిన ఫోటోల లబ్ధిదారులకు సోమవారం రోజు డబ్బులు మంజూరి అవుతాయని అన్నారు. కొన్ని టెక్నికల్ కారణాలవల్ల లబ్ధిదారులకు జాప్యం జరుగుతుందని, వాటిని సరిచేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి, మండల హౌసింగ్ అధికారి, మండల పరిషత్ కార్యాలయం కు వెళ్లాలని పీడీ చెప్పారు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 9398 ఇండ్లు మంజూరు కాగా 1749 మొదలు కాలేదని, 7649 ఇండ్ల నిర్మాణం కోసం మార్కింగ్ జరిగినట్లు, బేస్మెంట్ వరకు 4405 ఇండ్లు నిర్మాణం జరిగాయని, రూఫ్ వరకు 512 ఇండ్లు, స్లాబ్ లెవెల్ వరకు 172 ఇండ్లు నిర్మాణంలో ఉండగా ఏడు గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. రాజపేట మండలంలో 471 ఇండ్లు మంజూరు కాగా 53 ఇండ్లు మొదలు కాలేదని 418 ఇండ్లు మార్కింగ్ జరిగాయని 244 ఇండ్లకు బేస్మెంట్ వరకు బిల్లు వచ్చిందని 22 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు బిల్లులు మంజూరి అయ్యాయని, 7 ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు రాగా, ఒక ఇల్లు నిర్మాణం పూర్తి అయిందని పిడి వివరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**మోటకొండూర్ ఆగస్టు 20 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణంలో జాప్యం చేయొద్దని ఎప్పటి కప్పుడు అధికారులు ఇళ్ల నిర్మాణం పనులు పర్యవేక్షి ంచాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమం తరావు అధికారులు ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చెసి పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అందరూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని బిల్లులు పొందాలని లబ్ధిదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోపాల్ ,ఎంపీడీవో ఇందిరా, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ ,హౌసింగ్ ఏ ఈ రవిచంద్ర ,ఫీల్డ్ అసిస్టెంట్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెస్పీ బలోపేతానికి కృషి చేయాలి



*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఆగస్టు 20:*

మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెస్పీ బలోపేతానికి కృషి చేయాలని సూర్యాపేట జిల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు అన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశానికి వారు హాజరై మండలంలోని శోభనాద్రి గూడెం గ్రామానికి చెందిన పెద్దపొంగు శ్రీను ను ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడిగా ఎన్నిక చేసి నియామక పత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హోటల్స్‌ను తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 20 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని పలు భోజన హోటళ్లను హుజూర్‌నగర్ మున్సిపల్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని అప్పారావు, రాజేశ్వరి, వసుంధర, న్యూఅప్పారావు భోజన, బిర్యాని సెంటర్లను పరిశీలించి భోజన పదార్థాలను, ప్లాస్టిక్ వాడకంను పరిశీలించారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మెరిగ అశోక్ మాట్లాడుతూ అన్ని హోటల్స్‌లో నిల్వ ఉన్న భోజన పదార్థాలు కనిపించలేదని భోజనానికి ఉపయోగిం చే విస్తరాకులను ప్లాస్టిక్ పేపర్‌తో తయారు చేసినవి కాకుండా అరటిఆకులు, విస్తరాకులు వాడాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బం ది, హోటళ్ల యజమానులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 20 ప్రభాతవార్త*

పట్టణానికి చెందిన పెండ్యాల నాగరాజు ఉమాదేవి దంపతుల కుమా



రుడు నాగప్రేమ్ సాయి జన్మదినంను పురస్కరించుకొని వాసవి వనితా,వి క్లబ్‌ల ఆధ్వర్యంలో ప ట్ట ణ ం లో ని ఏరియా ఆస్పత్రిలో రోగులకు, వారి బంధువులకు, స్థానికులకు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిండెంట్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ రవికుమార్‌లు మాట్లాడుతూ కుమారుడి జన్మదినం పురస్కరించుకొని పేదవర్గాల కు అన్నదానం అందించి ఆకలి తీర్చడం ఎంతో గొప్ప విషయమని దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు క రాలపాటి పాపారావు,వీరవల్లి వెంకటేశ్వర్లు,వాసవి వనితాక్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు,కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హరీ ష్,రాంనరేష్,బూరుగ శ్రీనివాసరావు,ఉప్పలంచు సతీష్,గుడిపాటి ప్రవీణ,కాలంగి చిననర్సింహారావు,ధూళిపాల శ్రీనివాసరావు,దోర్నాల దయాకర్,చిల్లంచ ర్ల గీత ఆనంద్,అత్తలూరి నర్సింహారావు,కామిశెట్టి స్రవంతి, ఆదినారాయణ, పబ్బతి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరునికి ఘనంగా అభిషేకములు

*మేళ్లచెరువు ఆగష్ట్ 20 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ప్రదోషవ్రతం, శివపూజ సందర్భంగా నందీశ్వరునికి జలాభిషేకములు, శ్రావణ అభిషేకములు, శ్రీస్వయంభు శివలింగమునకు పాలాభిషేకములు, బిళ్వ అర్చనలు, మంగళ హారతులు అనేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చ నలు,ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి,చాగంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివ ధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి,సుదర్శనం ప్రసాదాచార్యులు, భ క్తులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో డంపింగ్ యార్డ్ పరిసరాలు పరిశుభ్రం

### తొలగిపోయిన దుర్వాస

### ఊపిరి పీల్చుకున్న రైతులు, ప్రయాణికులు, స్థానికులు



*కామేపల్లి,ఆగష్టు 20 ప్రభాత వార్త:*

కామేపల్లి డంపింగ్ యా ర్డ్ పరిసరాలను బుధవారం పరిశుభ్రపరిచారు. ఎంపీడీవో జీ.రవీందర్,ఎంపీఓ పి.ప్రభాకర్



రెడ్డి,పంచాయతీ స్పెషలాఫీసర్ బి.తారా దేవి ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి ఎండి ఫజల్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది జెసిబి సహాయంతో డంపింగ్ యార్డ్ పరిసరాలను పరిశుభ్రపరిచారు.డంపింగ్ యార్డ్ పరిసరా లను పరిశుభ్రపరచాలని తద్వారా దుర్వాసన నివారిం చి రైతులు, ప్రయాణికులు, స్థానికుల అవస్థలను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉపస ర్పంచ్ రాయల లక్ష్మయ్య విన్నవించిన విషయమై వార్త తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనంకు వారు స్పందించి అట్టి సమస్యను పరిష్కరించారు.దీంతో ఇటు రైతులు,ప్రయా ణికులు,అటు ప్రజలు దుర్వాసన నుండి విముక్తి పొంది ఊపిరి పీల్చుకోవడం జరిగింది.డంపింగ్ యార్డ్ పరిసరాలను అపరిశుభ్రపరచవద్దని,కోళ్ల వ్యర్థాలను రహదారిపై పడవేయవద్దని స్థానికులకు,చికెన్ షాపుల నిర్వాహకులు,వ్యాపారులకు పంచాయతీ కార్యదర్శి ఫజల్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ప్రజారోగ్యం దృష్ట్యా తాము చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

## మహాధర్నా వాల్ పోస్టర్ ఆవిష్కర

*నేరేడుచర్ల ఆగస్టు 20 ప్రభాతవా*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చలో హైదరాబాద్ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం ఇందిరాపార్కు వద్ద జరుగు మహాధర్నా ను విజయవంతం చేయాలని బుధవారం వాల్ పోస్టర్ నుఆవిష్కరించారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుట్లూరి సత్యనారాయణ రెడ్డి పి ఆర్ టి యు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి లుమాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగుల సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమును అమలు చేయాలని కోరారు, సెప్టెంబర్ ఒకటిన చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుగు మహాధర్నాలో సిపిఎస్ ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జూకూరి శ్రీనివాస్ మండల మహిళా కార్యదర్శి వి నాగవాణి పాఠశాల ఉపాధ్యాయులు జి శ్రీదేవి ఎన్ విజయకుమార్ పి సంధ్యారాణి ఎస్.కె నూర్జహాన్ సైదాబీ బి శ్రీనివాస్ బి స్వాతి రాములు నెల్సన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## కంపోస్ట్ ఎరువు తయారీ పై అవగాహ

*నేరేడుచర్ల ఆగస్టు 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 80 వ రోజు బుదవారం 10వ వార్డులోని చింతలబజార్ నందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారీ పై అవగాహన కల్పించారు, డెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు సూచించారు,చింతలబజార్ నందు రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు వీధి వ్యాపారుల సిఐజిగ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను. ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు, 10వ వార్డులోని మున్సిపాలిటీ రోడ్ నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమభావన సంఘంసభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*





దుమ్ముగూడెం మండలం బుర్రవేముల గ్రామ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకునికి తీవ్ర గాయాలు అయ్యాయి. మండల పరిధిలోని సీతానగరం గ్రామానికి చెందిన వాగే సాయిచరణ్ అనే యువకుడు భద్రాచలం నుండి దుమ్ముగూడెం మండలంకి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వాహనాన్ని తపించపోయి కింద పడ్డాడు. దీంతో మరోక వాహనం అతాని భుజం పైనుండి ఢీకొని వెళ్లగా తీవ్ర గాయాల పాలైయ్యాడు. శాతగాత్రుడిని 108 ద్వారా చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆస్తుపత్రికి తరలించారు.

## విద్యార్థులు సామాజిక నైతిక విలువలు పెంపొందించుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :*

విద్యార్థులు చదువుతోపాటు నైతిక సామాజిక విలువలు పెంపొందించుకోవాలని ఎంపీడీఓ లావణ్య, ఎం ఈ ఓ భూక్య సైదా నాయక్, హరిత ఫౌండేషన్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ కేశవరెడ్డి లు అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠ శా ల లో హరిత ఫౌండేషన్ మై వాయిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన మండల స్థాయి డిబేటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులు అత్యున్న త లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన పోటీల్లో లింగ గిరి జెడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థి యశ్వంత్ ప్రథమ బహుమతి, పట్టణ జెడ్‌పిహె చ్‌ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని జి. మోనిక ద్వితీయ బహుమతి, జెడ్‌పి హెచ్‌ఎస్ కరకాయలగూడెం విద్యార్థిని యశ్విత తృతీయ బహుమతి గెలు పొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమ తుల తో పాటు పోటీలో పాల్గొన్న విద్యార్థులకు మేమేంటో లు, పుస్తకా లు అందించారు. అలాగే హరిత ఫౌండేషన్ సంస్థ బెస్ట్ టీచర్ గా ఆర్. అన్వేష్ సాంఘిక శాస్త్రం స్కూల్ అసి స్టెంట్ టీచర్ ఆర్ అన్వేష్ ను శాలువా మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్రమం లో హరిత ఫౌండేషన్ ప్రతినిధులు వివిధ పాఠశాలల ఉపా ధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## దేశంలో టెక్నాలజీని అభివృద్ధి చేసిన రాజీవ్ గాంధీ



*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 20, ప్రభాత వార్త :*

భారతదేశ ప్రధానిగా పనిచేసిన కాలంలో దేశంలో టెక్నాలజీ టెలిక మ్యూనికేషన్ రంగాలను అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయ కులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అనేక రంగాలను అభివృద్ధి చేసి అనేక దేశాలతో స్నేహ సంబంధాలను మెరు గుపరిచిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అన్నారు. ఓటు హక్కు వయసు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరా లకు తగ్గించిన ప్రధాని రాజీవ్ గాంధీ నే నన్నారు. ఆయన ఆశయ సాధన కు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు, దొంగరి వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగ న్న గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,గల్లా వెంకటేశ్వ ర్లు ఎండి అజీజ్ పాషా, మన్సూర్ అలీ, సైదా మేస్త్రి, కోలపుడి యోహాన్, వల్లపుదాసు కృష్ణ గౌడ్, ఐల వెంకన్న గౌడ్, కుక్కడపు మహేష్ గౌడ్ అబ్దుల్ మజీద్, కోల మట్ట య్య, పాల్గొన్నారు

# గుంతల రోడ్లకు మరమ్మతులు చేయండి మహాప్రభో...

## - కంటితుడుపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

## - గుంతల రోడ్ల వద్ద బీఆర్ఎస్ నాయకుల ఆందోళన



*బూర్గంపహాడ్, ఆగస్టు 21, (ప్రభాతవార్త):*

పారిశ్రామిక ప్రాంతమైన సారపాక మసీద్ రోడ్డు గ్యాస్ గోడౌన్ సమీపంలో రహదారి గుంతలమయంగా మారిందని, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం నుంచి సారపాక వరకు ప్రధాన రహదారి బీటీ రోడ్డు సైతం గుంతలమయంగా మారి వాహనదారులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సారపాకలో గుంతల రోడ్ల వద్ద నాయకులు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు సానికొమ్ము శంకర్రెడ్డి, బీఆర్ఎస్ సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనులు మాట్లాడుతూ రహదారులన్నీ గుంతలమయంగా మారి వాహనదారులు ఈ రోడ్లపై ప్రయాణం చేయాలంటే నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గుంతలు పడిన సమయంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో వర్షాలు పడితే చిత్తడిగా మారి నీళ్లు నిలిచి మళ్లీ రోడ్లు పాడవుతున్నాయని శాశ్వత పరిష్కారం చూపేలా ఎమ్మెల్యే స్పందించాలని డిమాండ్ చేశారు. పెద్ద పెద్ద గుంతలతో వాహనదారులకు ప్రాణాపాయంగా మారినా ఆర్అండ్ బి అధికారులు, ఎమ్మెల్యే మొద్దు నిద్ర వహిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్లు ఎక్కడా మరమ్మతులకు గురికాలేదని, ఒకవేళ గుంతలు పడ్డా అప్పటి ఎమ్మెల్యే హయాంలో మరమ్మతులు తక్షణమే చేపట్టి వాహనదారులు, ప్రజల సమస్య తీర్చారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, సంబంధిత శాఖ అధికారులు కళ్లుతెరిచి తక్షణమే గుంతలు పడిన రహదారులకు శాశ్వత పరిష్కారం చూపాలని, అవసరమైతే నిధులు మంజూరు చేసి కొత్తగా రోడ్లు వేయించాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతి ఏసోబు, బెజ్జంకి కనకాచారి, యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మీచైతన్యరెడ్డి, పంగి సురేష్, కర్రి నాగేశ్వరరావు, భూక్యా కృష్ణ, బానోతు శ్రీను, గుల్ మహ్మద్, ఖాదర్, ఈశ్వరరావు, చట్టు ఆంజనేయులు, టిప్పు సుల్తాన్, దాసరి మోహనరావు, బండారు లక్ష్మీనారాయణ, ఆకుల పద్మ, అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# గురుకులాల్లో 419 సీట్లు భర్తీ

## - స్పాట్ కౌన్సిలింగ్‌తో అడ్మిషన్లు

## - భద్రాద్రి - ఖమ్మం జిల్లాలకు లబ్ది

*భద్రాచలం (ప్రభాతవార్త 20 ఆగస్టు):*

2025 - 26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలలో మిగిలివున్న ఖాళీలు (5వ తరగతి నుండి 9వ తరగతి వరకు) బాల బాలికల సీట్లు ఈనెల 19వ తేదీ బాలికలకు, 20వ తేదీ బాలురకు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందని ఖమ్మం గురుకులం రీజనల్ కోఆర్డినేటర్ అరుణ కుమారి అన్నారు. బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని గిరిజన గురుకుల కళాశాలలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో (బాలికలు మరియు బాలురు) 5,6,7,8,9వ తరగతులలో మిగిలివున్న ఖాళీలను నియోజకవర్గాల వారీగా విద్యార్థిని విద్యార్థులను భర్తీ చేయడం జరిగిందని, బాలికలు ఐదవ తరగతిలో 59 మంది, ఆరవ తరగతిలో 33 మంది, ఏడవ తరగతిలో ఏడుగురు, ఎనిమిదవ తరగతిలో 8 మంది, 9వ తరగతిలో 14 మంది మొత్తం 121 సీట్లు, అలాగే బాలురు ఐదవ తరగతిలో103 మంది, ఆరవ తరగతిలో 68 మంది, ఏడవ తరగతిలో 28 మంది, 8వ తరగతిలో 42 మంది, 9వ తరగతిలో 57 మంది మొత్తం 298 సీట్లు, బాలురు బాలికలు కలిపి 419 సీట్లు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గురుకులం పాఠశాలల ప్రిన్సిపాల్ లు రమాదేవి, రాణి, చైతన్య, మాధవి లత, శిరీష, మాధవి, వీరాస్వామి, సురేష్, శ్యాం కుమార్, హరికృష్ణ, భాస్కర్ మరియు గురుకులం పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ వైర్లు తక్షణమే తొలగించాలి

## - విద్యుత్ శాఖ డీఈ జీవన్ కుమార్



*బూర్గంపహాడ్, ఆగస్టు 21, (ప్రభాతవార్త):*

బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ స్తంభాలకు స్థానిక కేబుల్ ఆపరేటర్లు సెటప్ బాక్స్ లు కేబుల్ వైర్లు తక్షణమే తొలగించాలని విద్యుత్ శాఖ డి ఈ జీవన్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ స్తంభాలకు విద్యుత్ వైర్లకు దగ్గరగా సెటప్ బాక్స్ లు వైర్లు తగిలించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని మూడు రోజుల వ్యవధిలో తొలగించాలని లేనియెడల శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పనిసరిగా విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని విద్యుత్తును ఉపయోగించుకోవాలని సూచించారు లేనియెడల ఆయా మండపాల కమిటీ సభ్యులకు బాధ్యులు అవుతారని తెలియజేశారు. వినాయక నిమజ్జనం ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ తీగల వలన ప్రమాదం ఉంటే తమ దృష్టికి తేవాలని పేర్కొన్నారు.

# పాఠశాలకు చేయూత ట్రస్ట్ ఫ్యాన్లు వితరణ

*బూర్గంపహాడ్,ఆగస్టు21, (ప్రభాతవార్త):*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజరు గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు బుధవారం బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ వారు రెండు సీలింగ్ ఫ్యాన్లు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు విద్య అందించడం వలన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతూ తమ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందుకోవడానికి దోహదపడుతుందన్నారు. పేద కుటుంబంలో ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పుడు ఆ కుటుంబాలు పేదరికం నుండి బయటపడటమే కాకుండా పలువురికి సహాయ సహకారాలు అందిస్తారు అన్నారు. అదేవిధంగా చేయూత ట్రస్ట్ ప్రధాన లక్ష్యం నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటూ విద్య వైద్య రంగాలను ఎంచుకొని సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మానవతా విలువలు పాటించి తనలోని మానవత్వాన్ని చాటుకునే విధంగా పలువురికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. బంజరు గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా చేయూత ట్రస్ట్ నుండి సీలింగ్ ఫ్యాన్లు అందించడం జరిగిందని. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జెక్కిరెడ్డి మల్లారెడ్డి, ట్రస్టు గౌరవ అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, కోశాధికారి పుట్టి రాజేష్, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు సోమ ఆదిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బిజ్జం వెంకటరామిరెడ్డి, కామిరెడ్డి వెంకట నాగిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరోమణి, ఉపాధ్యాయులు రామారావు, సైదులు, కళ్యాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిస కావద్దు

## - ఎస్సై మధుప్రసాద్




*ములకలపల్లి, ఆగస్టు 20 (ప్రభాతవార్త) :*

విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని ములకలపల్లి ఎస్సై మధుప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పరిసరాలను, వ్యక్తులను గమనిస్తూ ఏదైనా అనుమానాస్పదంగా మాదకద్రవ్యాలు రవాణా చేసే, సేవించే వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి సమాచారం వెంటనే అధ్యాపకులు లేదా పోలీసులకు అందజేయాలన్నారు. మత్తుపదార్థాలు అమ్మేవారు విద్యార్థులనే లక్ష్యంగా తీసుకుంటున్నారని, విద్యార్థులు వీటిపై అప్రమత్తంగా ఉండాలని, చెడుకు దూరంగా ఉండి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కల్పన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అతహర్ అలీ, తెలుగు అధ్యాపకురాలు రాజేశ్వరి, కుమారస్వామి, సుచరిత, చంద్రమౌళి, సతీష్, ప్రమీల, రజని, సుప్రియ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పునర్వసు నక్షత్ర కళ్యాణ మహోత్సవం

*దుమ్ముగూడెం (ప్రభాతవార్త):*





బుధవారం పునర్వసు నక్షత్రం సందర్భంగా పవిత్ర గోదావరి నదీ జలాలను అర్చక స్వాములు తీర్థ బిందెలో తీసుకొని వచ్చి పర్ణశాల సీతా లక్ష్మణ సమేత రామచంద్ర స్వామివారికి పంచామృతములతో విశేష అభిషేకము తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పునర్వసు నక్షత్ర కళ్యాణ మహోత్సవమును అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా వైభవంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము మాంగల్య ధారణ అనంతరం కళ్యాణ తలంబ్రాలు ఘట్టములను వైభవంగా నిర్వహించారు. ప్రతికూల వాతావరణం దృష్ట్యా కళ్యాణ మహోత్సవమును అంతరాలయంలో నిరాడంబరంగా నిర్వహించారు. స్వల్ప సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమమును వీక్షించి స్వామివారి కళ్యాణ అక్షతలు శిరసన ధరింప చేసుకొని అనంతరం దేవస్థానం వారు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారికి అమ్మవారికి కట్నం కానుకలు సమర్పించి తరించారు. ఈ మహాత్మ్యార్యం ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్ పర్యవేక్షణలో ఆలయ ముఖ్య అర్చకులు భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, నరసింహాచార్యులు, వరప్రసాదశర్మ, వేదపండితులు వారు నిర్వహించారు.

# టిఎస్‌సిపిఎస్ రద్దు మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

*దుమ్ముగూడెం (ప్రభాతవార్త):*



ఉద్యోగ ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సెప్టెంబర్ 1వ తేదీన ఇందిరా పార్క్ హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ను పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కారంపూడి దశమ్ బాబు బుధవారం ఆశ్రమ ఉన్నత పాఠశాల రామచంద్రుని పేటలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పూనెం నరసయ్య, దుమ్ముగూడెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దగ్గుపల్లి శ్రీనివాసరావు, బోళ్ల మల్లికార్జున రావు, రాష్ట్ర నాయకులు సైదులు, నరేష్, చిన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# నేటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

## - డ్రా తీసిన సీఐ నరేష్

## - ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు వెలన్‌కుమార్





అంబేద్కర్ ఐటీఐ కరస్పాండెంట్ ఎల్లెన్ కుమార్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ అప్పారావు, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగూడెం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

ఈ నెల 21వ తేదీ నుంచి అంబేద్కర్ ఐటీఐ కరస్పాండెంట్ వెలన్ కుమార్ ఆధ్వర్యంలో దొరయ్ స్వామి మెమోరియల్ రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందుకు తగిన అన్ని ఏర్పాట్లతో పాటు రిజిస్ట్రేషన్ చేసుకున్న టీములలో డ్రా నిర్వహించి పోటీల్లో పాల్గొనే జట్లను ఎంపిక చేశారు. ఈ నేపద్యంలో బుధవారం రాత్రి రామవరం సాధన గ్రౌండ్‌లో సీఐ నరేష్ చేతుల మీదుగా డ్రా తీయించడం జరిగిందని నిర్వాహకులు వెలన్‌కుమార్ చెప్పారు. రామవరంలోని సాధన గ్రౌండ్‌లో ఈ పోటీలు ఉంటాయని, ప్రతీ క్రికెట్ ప్లేయర్ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పాల్గొనే జట్లు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 6 గంటల్లోపు తమ జట్టు వివరాలతో పాటు రూ.1500 చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పడంతో ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న జట్లలో పోటీల్లో ఏయే జట్లు ఏయే తేదీల్లో పాల్గొనాలో అనే విషయాలకు సంబంధించి డ్రా నిర్వహించారు. ప్రతీరోజు నాలుగు మ్యాచ్‌లు నిర్వహించబడతాయని, విన్నర్స్ జట్టుకు రూ.25 వేలు నగదుతో పాటు ట్రోఫీ, రన్నర్స్ జట్టుకు రూ.15 వేలతో పాటు ట్రోఫీ, మూడవ బహుమతి ట్రోఫీ ఉంటుందని చెప్పారు. డ్రా కార్యక్రమంలో సీఐ నరేష్‌తో పాటు వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, నిర్వాహకులు,

### - నిబంధనలు ఇవే...

కేవలం రెడ్ టెన్నిస్ బాల్‌తో మాత్రమే పోటీలు జరుగుతాయని, ప్రతీ మ్యాచ్‌కి మ్యానాఫ్‌ది మ్యాచ్ ఇవ్వబడుతుందని, ఎవరి టీంలో వారు మాత్రమే ఆడాలని, 14 మంది ప్లేయర్స్ పేర్లు మొదట ఇవ్వాలని, వారు మాత్రమే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని, ఒక టీమ్‌లో ఆడిన వారు వేరొక టీమ్‌లో ఆడే అవకాశం ఉండదని చెప్పారు. ఎవరి కిట్, సేఫ్టీ వారిదే అని, నిర్వాహకులకు ఎలాంటి సంబంధం ఉండదని, షూ లేని వారిని ఆటలో అనుమతించరని, సేఫ్టీ లేకుండా ఆడి ఏదైనా జరిగితే ఎవరికి వారే బాధ్యత వహించాలని చెప్పారు. ఈ టీమ్ చెప్పిన రోజే అమౌంట్ పంపించాలని, అమౌంట్ పంపని టీమ్‌లు డ్రాలో ఉండదని, సమయానికి రాని జట్టుకు ప్రతీ 15 నిమిషాలకు ఒక ఓవర్ తగ్గించబడుతుందని, తుది నిర్ణయం అంపైర్లది, మేనేజ్‌మెంట్‌దే అని చెప్పారు., మరింత సమాచారం కోసం అప్పన్న - 957331515, నరేష్ - 8309664404, అశోక్ - 8919240311 న ంబర్లకు సంప్రదించాలని కోరారు.

# మొదటి ప్రమాద హెచ్చరిక జారీ.. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

బుధవారం ఉదయం 08.15 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకున్నది. ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు . వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తాం

## - టీబీజీకేఎస్ సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**రుద్రంపూర్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ కు కొత్త బొగ్గు గనులు తీసుకురాకుండా గారడి మాటలతో కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని రాష్ట్ర మాజీ మంత్రి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన టీబీజీకేఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్త బొగ్గు గనుల సాధన కోసం, ఆదాయ పన్ను రద్దు కోసం ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని, కార్మిక సమస్యల పరిష్కారం కోసం సింగరేణి భవన్ ను ఎదుట నిరసన పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు.సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు కొత్త బొగ్గు గనులను సాధించడంతోనే ముడిపడి ఉన్నదని సమావేశం అభిప్రాయపడింది. ఎలాంటి టెండర్ ప్రక్రియ లేకుండా తెలంగాణలోని బొగ్గు గనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని సమావేశం డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నాలుగు ఉమ్మడి జిల్లాలలోని బొగ్గుబ్లాకులను సింగరేణికే కేటాయించి, కార్మికుల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల ఉపాధి అవకాశాలను కాపాడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త బొగ్గు గనులు సింగరేణి సంస్థకు కేటాయించే విధంగా చొరవ చూపాలని, ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమావేశం డిమాండ్ చేసింది. ఇన్కమ్ టాక్స్ ను బొగ్గు గని కార్మికులకు రద్దు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది. సింగరేణి సంస్థ 2024 25 సంవత్సరంలో సాధించిన లాభాలను వెంటనే ప్రకటించాలని, అందులో నుండి 35 వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేసింది. 190/240 మాస్టర్లు పూర్తి చేసుకున్న బదిలీ వర్కర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని, వివిధ డిజిగ్నేషన్లపై యాక్టింగ్ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమోషన్ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న వివిధ డిజిగ్నేషన్ లలో ఖాళీలను పూరిం చాలని డిమాండ్ చేసింది. 40 వేల కోట్ల రూపాయల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసింది. సింగరేణి సంస్థ పరిరక్షణకు సేవ్ సింగరేణి బచాలో కాంగ్రెస్ కు హటావో పేరిట సింగరేణి యాత్ర నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా



నిర్ణయించింది. టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణారెడ్డి, బాల్క సుమన్, పుట్ట మధుకర్, కోరుకంటి చందర్, హరిప్రియ నాయక్, చిన్నయ్య, దివాకర్ రావు, టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, ఉపాధ్యక్షులు బడికల సంపత్ మంగీలాల్ తో పాటు 10 డివిజన్లో ఉపాధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గం కౌన్సిల్ సభ్యులు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, వసి కర్ల కిరణ్,మురళి బోరింగ్ శంకర్, ఈశ్వర్, అశోక్, తిరుపతి,తదితరులు హాజరయ్యారు.కొప్పుల ఈశ్వర్ టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షుడుతెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను టీబీజీకేఎస్ కేంద్ర జనరల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సంఘం గౌరవాధ్యక్షుడుగా కొప్పుల ఈశ్వర్ పేరును ప్రతిపాదించగా నూనె కొమురయ్య కేతిరెడ్డి సురేందర్ రెడ్డి కాపు కృష్ణ బలపరిచారు సమావేశంలో పాల్గొన్న నాయకులు ఏకగ్రీవంగా ఈశ్వరన్నను హర్షద్వానాల మ ధ్యఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి

## అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి

## - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**



ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది.కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలియజేశారు.అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు,వాగులు,వంకల వద్దకు వీడియోల కోసం, సెల్ఫీల కోసం వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

# గరిమెళ్లపాడు నర్సరీని సందర్శించిన కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు

**కొత్తగూడెం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం సమీపంలోని గరిమెళ్లపాడు నర్సరీని కోకోనట్ డెవలప్‌మెంట్‌బోర్డు ఆధ్వర్యంలో ఎన్‌రిచ్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ కోకోనట్ కార్యక్రమాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఖమ్మం డీడీహెచ్ మధుసూధన్, కోకోనట్ బోర్డు డీడీ మంజునాథ్ రెడ్డి, డీహెచ్ అండ్ ఎసేవో కిషోర్‌లు హాజరయ్యారు. కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు పథకాలు గురించి క్లుప్తంగా వివరించారు. కొబ్బరి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించడానికి ధరఖాస్తు చేసుకొని ఈ పథకాల వల్ల లబ్ది పొందాలని కోరారు. రైతులు తమ సంబంధిత ఉత్యాన అధికారులను కలిసి



ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారులు, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# మూడు రోజుల శిక్షణకు హాజరైన సీపీఐ నేతలు



**చుంచుపల్లి, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, గాజుల రామారంలోని మహారాజ గార్డెన్స్‌లో 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా జరిగే కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు వీరాస్వామి, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌సీడబ్ల్యూ యూనియన్ (ఏఐటీయూసీ) వంగా వెంకట్, సిపిఐ నాయకులు రాంచందర్, సుధాకర్ పాల్గొనడం జరిగినది.

# భారతదేశాన్ని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- పాల్వంచలో కొత్వాల ఆధ్వర్యంలో రాజీవ్‌కు నివాళులు**



పాల్వంచ టౌన్, ఆగస్టు 20 – ప్రభాతవార్త:

టెక్నాలజీ రంగంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు కొనియాడారు. దేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బుధవారం పాల్వంచలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ,ఇందిరా గాంధీ అమర్ హై సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల నాయకత్వం వర్ధిల్లాలి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి,అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రత కోసం ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీలు బలిదానం అయ్యారన్నారు. ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు మతసామరస్యాన్ని కాపాడాలన్నారు రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కంకణబద్దులు కావాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు మహిమతి రామలింగం, కాల్వ భాస్కర్ రావు, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్, వాసుమల్ల సుందర్రావు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, నల్లమల సత్యం, బత్తుల వెంకటేశ్వరరావు, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, మస్నా శ్రీనివాస్, కటుకూరు శేఖర్, భూక్య గిరిప్రసాద్, జగన్నాథం అజిత్,చింతలచెరువు రమేష్, వాసుమల్ల సోమయ్య, ఎర్రగుంట నరసింహారావు,బి ప్రభాకర్, కూరగాయల యూనియన్ నాయకులు కృష్ణవేణి, సత్యనారాయణ, శివ, భవానీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




# దేశంలోనే విలక్షణ నటుడు చిరంజీవి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, ఆగస్టు 20 – ప్రభాతవార్త:



దేశంలోనే విలక్షణమైన నటుడు చిరంజీవి అని తెలుగు ప్రజలు గర్వించదగిన వ్యక్తి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 22వ తేదీన మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా బుధవారం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షులు షేక్ ఖాసిం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కొత్వాల ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ చిరంజీవి ఆధ్వర్యంలో దేశంలో బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేసి లక్షలాదిమందికి ప్రాణదానం చేస్తున్న మెగా ఫ్యాన్స్ అభినందనీయులని అన్నారు. ఫ్యాన్స్ ఎప్పుడు సమాజ సేవలో ముందుండాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మెగా ఫాన్స్ అధ్యక్షులు షేక్ ఖాసిం, జగదీష్, నాగరాజు, బ్రహ్మం, దేవ, రసూల్, రాము, శాంసన్, చంటి, లాల్ సింగ్, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఎ జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, అలెక్స్, వాసుమల్ల సుందర్రావు, కటుకూరి శేఖర్, వాసు మల్ల సోమయ్య, జి ప్రభాకర్, భోగినీ సందీప్, ఎర్రగుంట నరసింహారావు, పాతూరి రామమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పాల్వంచ టౌన్, ఆగస్టు 20 – ప్రభాతవార్త:



పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాల్వంచ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, పాల్వంచ ఎస్సై జీవన్‌రాజ్, కళ్యాణి, పాల్వంచ సూపరింటెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర చేతుల మీదుగా రక్తదాన కార్యక్రమం ప్రారంభించారు. 21 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొండ వేంకన్న చారి, రామ్మోహన్ రెడ్డి, బ్రహ్మం సిద్దు, రమేష్, నాగరాజు, బాలాజీ సాయి తేజ, దేవా రసూల్, లక్ష్మి నారాయణ ,మీరా, చారి, సంసోన్ ,రాము, పండు ,చంటి, లాల్ సింగ్ కటుకూరి శేఖర్ బాబు, భోగిని సందిప్, భాను , సాయి, వీనిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ లైన్ల ఎత్తు పెంచాలి

**- వినాయక చవితి సందర్భంగా విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**- వీడియో కాన్ఫరెన్స్‌లో టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి**



కొత్తగూడెం, ఆగస్టు 20 – ప్రభాతవార్త:

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో బుధవారం సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి తన పరిధిలో ఉన్న 16 సర్కిళ్ల పరిధిలోని సూపెరింటెండింగ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహెందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న వినాయక చవితి పండుగ సందర్భముగా గణేష్ విగ్రహాల తరలింపు మమ్మురంగా జరుగుతుందని విద్యుత్ అధికారులు అప్రమమతంగా ఉండాలని విగ్రహాలు తరలించే రహదారుల్లో విద్యుత్ నెట్‌వర్క్ పరంగా ఎలాంటి లోపం లేకుండా చూడాలని ఆదేశించారు. వినాయక విగ్రహాల తయారీ కేంద్రాలను సందర్శించాలని ప్రమాద భరితంగా ఉన్న లైన్ల ఎత్తు పెంచాలని అన్నారు. ఎత్తు గల విగ్రహాల తరలింపు సమయంలో లైన్లకు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గణేష్ విగ్రహాల తరలింపులో మరియు మండపాల్లో విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మండప నిర్వాహకులను, ప్రజలకు సూచించారు. ప్రజలు, భక్తులు, మండప నిర్వాహకులు మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు పాటించాలని కోరారు.

## - విగ్రహాల తరలింపులో

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1. విగ్రహాల ఎత్తుని బట్టి రూట్ ని నిర్ణయించుకోవాలి. ఒకవేళ ఎక్కడైనా సమస్యలు ఉంటే విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలి.
2. విద్యుత్ లైన్ల నుండి కనీసం రెండు అడుగుల దూరం పాటించాలి. లైన్ లో ప్రవహించే విద్యుత్ సరఫరా ప్రభావం/ఇండక్షన్ ఉంటుంది.
3. ఎత్తైన మెటల్ విగ్రహాల తరలింపులో మరింత అప్రమత్తంగా ఉండాలి.
4. మెటల్ ఫ్రేమ్ లతో కూడిన డెకొరేషన్ లను వీలైనంత మేరకు తగ్గించాలి.

## - మండపాల వద్ద

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1. మండపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కోసం సామాన్యులు స్తంభాలు ఎక్కరాదు. సంస్థ సిబ్బంది ద్వారానే విద్యుత్ కనెక్షన్ పొందగలరు.
2. ఐఎస్ఐ మార్క్ కలిగిన ప్రామాణిక విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలి. ఎలాంటి జాయింట్ వైర్లు వాడరాదు. తగినంత కెపాసిటీ కలిగిన ఎంసీబీ తప్పనిసరిగా వాడాలి. ఇది విద్యుత్ ప్రమాదాల నుండి రక్షణ ఇస్తుంది.
3. మండపాల్లో విద్యుత్ సంబంధిత పనులు చేసేటప్పుడు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. విద్యుత్ వైర్ల/పోల్స్, ఇతర ప్రమాదకర విద్యుత్ పరికరాల నుండి పిల్లల్ని దూరంగా ఉంచండి.
4. ఒక వేళ ఎవరికైనా విద్యుత్ షాక్ తగిలితే వారికి వెంటనే వైద్య సహాయం అందించి, ఆ ప్రమాదం గురించి దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి తెలియజేయగలరు.
5. విద్యుత్ వైరింగ్ లో ఎక్కడైనా లీకేజ్ ఉంటే, వర్షాలు కురిసినప్పుడు తేమ వలన షాక్ కలిగే అవకాశమున్నది. కనుక మండప నిర్వాహకులు ప్రతి రోజు తప్పనిసరిగా వైరింగ్ ను క్షుణ్ణంగా పరిశీలించాలి.

ఇంకా వినాయక నిమజ్జన రూట్ లన్ని తనిఖీ చేపట్టాలని అన్నారు. రూట్ క్లియరెన్స్ ఉండేలా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాలు పెట్టె సభ్యులతో మాట్లాడి విద్యుత్ పట్ల జాగ్రత్త వహించాలని 16 సర్కిళ్ల ఎస్.ఈ.లకు చెప్పారు.

అలాగే పోల్ ల పైన ఉన్న టివి కేబుల్ వైర్లు, ఇంటర్నెట్ కేబుల్ వైర్లు తొలగించమని కేబుల్ ఆపరేటర్లకు, ఇంటర్నెట్ ఆపరేటర్లకు సమావేశాలు నిర్వహించి అత్యంత ప్రమాదభరితంగా ఉన్నాయని, విద్యుత్ ప్రమాదాల జరుగుతున్నాయని, విద్యుత్ అధికారులతో సమన్వయం చేసుకొని అందుకు అనుగుణంగా కేబుల్ వైర్లను రిఅలైన్మెంట్ చేసుకోవాలని కోరాలని 16 సర్కిళ్ల ఎస్.ఈ. లను ఆదేశించారు. రిఅలైన్మెంట్ చేసుకొని యెడల తొలగించాలని ఆదేశించారు. చిందరవందరగా ఉన్న కేబుల్ వైర్లు ఉండటం చేత విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయని, మొదట ప్రజల భద్రత, ప్రాణాలు ముఖ్యమని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే పరిస్థితి లేదని చక్కగా ఒక పద్ధతి ప్రకారం కేబుల్ వైర్లు అమర్చుకోవాలని సూచించారు. విద్యుత్ లైన్స్ ఎక్కడైనా తెగి పడ్డా, మరియు ఇతర అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే 1912 కు గాని సమీప ఫ్యూజ్ ఆఫ్ కాల్ కు కాల్ చేసి విద్యుత్ సిబ్బందికి తెలియజేయగలరని సీఎండీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజెక్ట్ వి.మోహన్ రెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్ టి.మధుసూదన్, సీజీఎం అశోక్, జీఎం సురేందర్ 16 సర్కిళ్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి

పాల్వంచ టౌన్, ఆగస్టు 20 – ప్రభాతవార్త:



భారతరత్న,మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ కార్యాలయం నందు ఘనంగా పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు నివాళులర్పించారు. సద్భావన దివస్‌ని పురస్కరించుకొని సద్భావన ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ... సాంకేతిక భారతానికి పునాదులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత, మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు ఎస్ఏ జలీల్, బాలునాయక్, కొమ్రాజు విజయ్, చింతా నాగరాజు, రాము నాయక్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంకి శ్రీనివాస్, సమ్మిడి జనార్ధన్ రెడ్డి, లింగ్యా నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శశి,పట్టణ మహిళా కాంగ్రెస్ నాయకులు మురారి పద్మ,రూరల్ కాంగ్రెస్ నాయకులు సుమన్, మాలు, దీపసింగ్, వెంకటేశ్వర్లు చారి, పోటు ప్రవీణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- ఆగస్టు 23న హైదరాబాద్‌లో మహాధర్నాను విజయవంతం చేయండి**

బోనకల్, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ తెలియజేశారు. బోనకల్ మండల కేంద్రంలో బుధవారం నాడు జరిగిన సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికల హామీలను అమలు పరచడం లేదు. నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, డిఎడ్, బిఎడ్ అర్హతలున్నప్రతి యస్‌జిటికి పియస్‌హెచ్‌యం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని,



వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు టైమ్స్ స్కేలు ఇవ్వాలని, గురుకుల పాఠశాలల టైం టేబుల్ మార్చాలని 010 హెడ్ ద్వారా జీతభత్యాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు పై సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి అనేక మార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికి మంత్రులు, ఆఫీసర్ల కమిటీలు వేసినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గత నెలలో దశలవారీ ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని యుయస్‌పిసి నిర్ణయించిందన్నారు. జులై 23, 24, 25 తేదీలలో మండల తహసీల్దార్ల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మెమోరాండాలు సమర్పించామని, రెండవ దశలో ఆగస్టు 5న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాలు అందజేశామని అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. అనివార్యంగా ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ చూపి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటియఫ్ బోనకల్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి .గోపాల్ రావు, మండల కార్యదర్శి పి. నరసింహారావు, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, మండేపూడి. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత, సమగ్రత కోసం కృషి చేసిన రాజీవ్ గాంధీ

**- ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి**

మధిర ఆగస్టు 20 ప్రభాతవార్త:

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81జయంతినీ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కేశవ్ భవన్ నందు మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలను అభివృద్ధికి తొలి బీజం వేసిన మహానీయుడు రాజీవ్ గాంధీ అన్నారు. దేశ భవిష్యత్తుకు పునాది యువతే అన్న ఆశయ సూక్తికి అనుగుణంగా ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు మార్చి దేశ రాజకీయ చిత్రపటంలో ప్రభుత్వ పాలకులను ఎన్నుకునే బాధ్యత యువతపై ఉంచిన నాయకుడు నేత రాజీవ్ గాంధీ అన్నారు. టెలికాం విప్లవం ద్వారా గ్రామీణ భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసిన గొప్ప వ్యక్తి రాజీవ్



గాంధీ అని ఆయన కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, స్థానిక స్వపరిపాలనకు ఊతమిచ్చారన్నారు. విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టి యువతకు కొత్త అవకాశాలు సృష్టించడం తో పాటు మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి సమాజంలో సానుకూల మార్పులు తెచ్చిందని ఆయన చెప్పారు. రాజీవ్ గాంధీ దేశ సేవ కోసం చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, మునుగోడు వెంకటేశ్వర్లు, తలుపు వెంకటేశ్వర్లు, నిడమానూరు వంశీ, అద్దంకి రవి, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, జహంగీర్, కోట భూపాల్, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

చింతకాని ప్రభాతవార్త ఆగస్టు 20 :

మండలంలో భారతీయ జనతా పార్టీని బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు కోటేశ్వరరావు తెలిపారు స్థానిక చింతకాని మండల కేంద్రంలో బిజెపి కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో కషాయి జెండాను ఎగరవేయాలన్నారు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పోటీ చేయాలని కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని ముందుకు పోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు ప్రబారి మందాడపు సుబ్బారావు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొండ గోపి నాయకులు కొరుపల్లి శ్రీను , మద్దినేని వెంకటేశ్వర్లు , అనగాని రామారావు ,గోదా మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ సత్తెనపల్లి గోపి నాగాచారి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు ముఖ్య అతిథులుగా హాజరైన ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు. ఈరోజు చింతకాని మండలంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యాలయం బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నెల్లూరు కోటేశ్వరరావు గారు విచ్చేసి రబ్బేన్ కట్ చేసి, బీజేపీ జెండా



ఆవిష్కరించారు. బిజెపి పార్టీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు, ప్రభారీ మందడపు సుబ్బారావు, సీనియర్ నాయకులు మదినేని వెంకటేశ్వర్లు, అనగాని రామారావు, కొరిపెలి శ్రీను, చెన్నూరి నాగచారి, షేక్ సిద్దుమియా, ప్రధాన కార్యదర్శులు గోదా మంగయ్య, ఇమ్మడి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బక్క సత్యనారాయణ, చింతల కృష్ణ, పులి ప్రవీణ్, యువ మోర్చా మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, నాయకులు బూత్ అధ్యక్షులు బల్లి పిచ్చారావు, బుర్ర శ్రీను, పరిచగాని ఎల్లయ్య, నరసింహారావు, వేముల ఎల్లయ్య, నర్సంశెట్టి కృష్ణారావు, బుర్ర శ్రీను, దేశిన్ని గోపాలరావు, ముత్తయ్య, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అశ్వాపురం సిఐ జి.అశోక్ రెడ్డి**

అశ్వాపురం, ప్రభాతవార్త ఆగస్టు 20 :

అశ్వాపురంమండల పరిధిలో గల గోదావరి పరిహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమతంగా ఉండాలని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల్లో వరద నీరు




రావటంలో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం బుధవారం సాయంత్రం ఏడు గంటలకు 47 అడుగులకు చేరుకుందని, రెండో ప్రమాద హెచ్చరిక కు చేరువలో ఉందని గోదావరి వరద పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి తీర గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వరద నీరు పెరిగే క్రమంలో చేపల వేటకు వెళ్ళొద్దని, పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య ఉంటే 100కి కాల్ చెయ్యాలని తక్షణమే పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.




## మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను సందర్శించిన సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర

బోనకల్, ప్రభాతవార్త :



ఎరువులను ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎరువుల దుకాణాలలో, ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, సేల్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, పాస్ మిషన్ పరిశీలించారు. ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించకుండా రైతులకు సరిపడా ఎరువులను అందించాలన్నారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులు యూరియాను అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేసుకోవాలని, అలాగే యూరియాను ఒకేసారి కాకుండా దఫ దఫాలుగా వినియోగించడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి గోగుల హరికృష్ణ ఎరువుల షాప్ యజమానులు చన్నా సుధీర్ పాల్గొన్నారు.

## మాజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ "వెలగపూడి" మృతి

**- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**

మధిర ఆగస్టు 20 ప్రభాతవార్త:



మధిర మండలం సిరిపురం గ్రామానికి చెంది నసీనియర్ రాజకీయ నాయకులు, మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కమీషన్ వ్యాపార దిగ్గజం సిరిపురం గ్రామానికి చెందిన వెలగపూడి శివరామ్ ప్రసాదరావు(77) బుధవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దనే చికిత్స పొందుతున్న వెలగపూడి తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి నియోజకవర్గం లో ముఖ్య నాయకులుగా జిల్లాలో రాష్ట్రంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును పొందిన ఈయన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత ఆత్మీయుడు., అనుచరుడు. తుమ్మల రాజకీయ ప్రస్థానంలో ఆయన వెంట తుది వరకు నడిచిన వ్యక్తి వెలగపూడి. తెలుగుదేశం పార్టీలో ప్రస్థానం ప్రారంభించి టిఆర్ఎస్ పార్టీ లో కొనసాగి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ లో ఆయన ఉన్నారు. ఈయన మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, తో పాటు పలువురు వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా పరామర్శించి సంతాపం ప్రకటించారు, అలాగే తెదేపా ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మధిర నియోజకవర్గానికి చెందిన పేద రాజకీయ పార్టీల నాయకులు, ఆయన అభిమానులు, అనుచరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# గోదావరి లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రోడ్డుని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

**- తూరుబాక వద్ద వరదకు డైవర్షన్ రోడ్డుకి గండి**

**- భద్రాచలం - చర్ల రాకపోకలకు అంతరాయం**

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





గోదావరి నీటి మట్టం క్రమేపి పెరుగుతున్న దృశ్య నది పరివాహక ప్రాంత ప్రజలు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్ ప్రజలకు తెలిపారు. ఏస్పీ రోహిత్ రాజ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బుధవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి, దుమ్ముగూడెం మండలం తూరబాక సమీపంలో ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో వాహనాల రాకపోకల కోసం డైవర్టు రోడ్డుని నిర్మించారు. అట్టి డైవర్టు రోడ్డు సమీపంలో గోదావరి వరద నీరు చేరింది. ఆ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ ఎస్పీ పరిశీలించారు. డైవర్షన్ పూర్తిగా నీట మునిగినట్లయితే వాహనల రాకపోకలకు దారి మళ్లించి, అధికారులు అప్రామత్తంగా ఉండాలని, వరదలకు తీసుకోవాల్సిన జాగ్రతలపై అధికారులకు పలు సూచనలు చేశారు. గోదావరి ఉధృతి పెరిగితే నది పరివాక ప్రజలను పునరావస కేంద్రాలకు పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సబ్ కలెక్టర్ కృనల్ క్రేస్ట, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్, సీఐ బి.అశోక్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- తూరుబాక డైవర్షన్ రోడ్డుకు గండి**

దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి తూరుబాక గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు వద్ద తత్కాలికంగా నిర్మించిన డైవర్షన్ రోడ్డుకి గండి పడింది. జిల్లా, ఎస్పీ పరిశీలించిన కొన్ని గంటల తరువాత నీటి వదృతి పెరగడంతో డైవర్షన్ రోడ్డుకు గండి పడింది. దీంతో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై రాకపోకలను అధికారులు నిలిపివేశారు. భద్రాచలం నుంచి వచ్చే వాహనాలు యటపాక గ్రామ సమీపంలో పాల్‌టెక్నిక్ మీదుగా చేరుపల్లి, మారాయిగూడెం మీదుగా ములకపాడు నుండి చర్ల వైపుకు వాహనాలను అనుమతిస్తున్నారు. ఇదిఇలా ఉండగా దుమ్ముగూడెం హెడ్ లాస్ వద్ద గోదావరి నీటి మట్టం 23 అడుగులకు చేరింది.



# ఎన్నికల్లో పోటీ లేని భారత్ లేబర్ ప్రజా పార్టీ రద్దు ప్రతిపాదన

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వెల్లడి**

కొత్తగూడెం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:




ఎన్నికల్లో పోటీలో లేని రాజకీయ పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ లేబర్ ప్రజా పార్టీ గత ఆరు సంవత్సరాలుగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో గాని, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గాని, ఉప ఎన్నికలలో గాని తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 లోని సెక్షన్ 29ఏ ప్రకారం ఆ పార్టీ విధివిధానాలు అమలు చేయకపోవడం స్పష్టమైందని కలెక్టర్ వివరించారు. ఆర్టికల్ 324, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 లోని సెక్షన్ 29ఏ క్రింద ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించుకుంటూ, పై పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించేందుకు ప్రతిపాదన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాతినిధ్యం ఏమైనా ఉంటే ఆ పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి ఈ నెల 25వ తేదీ లోగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించవలసిందిగా సూచించారు. ఈ నెల 29వ తేదీన విచారణ నిర్వహించనున్నందున పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. ఎలాంటి సమాధానం రాకపోతే, పార్టీ తరపున ఏ అభ్యంతరం లేనట్టుగా పరిగణించి, ఎన్నికల కమిషన్ రద్దు ఉత్తర్వులు జారీ చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# దేశ అభివృద్ధి ఆధ్యుడు రాజీవ్ గాంధీ


**- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**

**- ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**



కరకగూడెం, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పిస్తూ యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ అని అన్నారు. భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆధ్యుడు పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు దేశ సౌభ్రాతృత్వం కాపాడడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయులు, నవభారత నిర్మాత భారతరత్న దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ. ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనాధ్యక్షులు భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులర్పిస్తూ, రాజీవ్ గాంధీ ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు తొలేం నాగేశ్వరరావు, మోకాళ్ళ పాపారావు, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నేతాజీ, జట్ల సత్యం, మండల నాయకులు ఎర్ర సురేష్, పూజారి వెంకన్న, పోలేబోయిన సీతారాంబాబు పూణేం బుచ్చయ్య, గొగ్గలి రవి, వగలబోయిన శ్రీను, గాంధర్ల రామనాథం, కరకపల్లి నాగేష్, దుర్గం కన్నయ్య, సురా సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# రాజులు లేని రాజ్యాలు

**- కార్యదర్శులపై ఋణభారం**

**- మల్టీ పర్పస్‌పై పనిభారం**

**- మొత్తంగా గ్రామాల్లో**

**చెత్తాచెదారం**




అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 20:

గ్రామాల్లో సర్పంచులు లేక సమస్యలు పరిష్కారం కాక అన్ని రకాల సమస్యలు నిండిపోయి రాజులు లేని రాజ్యాలుగా మిగిలిపోతున్నాయి. గత సంవత్సరం జనవరి నెలతో సర్పంచుల పదవీకాలం ముగియడంతో అప్పటినుండి నేటి వరకు గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారుల పరిపాలన నడుస్తోంది. ఇతర శాఖలకు సంబంధించిన అధికారులను ప్రత్యేక అధికారులు గా నియమించటంతో వారి శాఖతో పాటు పంచాయితీ పాలన వారు పనిభారంతో నిర్వహించలేకపోతున్నారు. గ్రామ పంచాయితీ లకు సర్పంచ్ లు లేకపోతే ప్రజల దుస్థితి ఎట్లా ఉంటుందో అని చెప్పటానికి నిదర్శనంగా ఈరోజు గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రజల కనీస వసతులు కల్పించటానికి పంచాయతీలలో నిధులు లేక కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామాల్లో చెత్త సేకరణ లేదు, చెత్త సేకరించటానికి పంచాయితీ ట్రాక్టర్ వీధుల్లో తిప్పి చెత్త సేకరించాలి. ట్రాక్టర్ డీజిల్ కి పైసలు లేవు. వీధిలైట్లు నిర్వహణ సరిగా లేదు. ఇప్పటికీ సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిన దగ్గర నుండి పంచాయితీ కార్యదర్శులు వారికి వచ్చిన జీతం పైసలు ఖర్చుపెట్టి అవీ సరిపోక అప్పులు తెచ్చి మరీ ప్రజా సమస్యలు తీరుస్తూ నెట్టుకొస్తున్నారు. ఇంటి పన్నులు వసూలు చేస్తే అవి చిన్న చిన్న రిపేర్లకే సరిపోతున్నాయి. పాలకవర్గాలు లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రావట్లేదు. పరిపాలన కోసం రుణాలు తెచ్చి మరీ రుణభారం మోస్తున్నారు. వచ్చే జీతం కుటుంబ పోషణకే సరిపోక ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం నుండి ఏ శాఖాపరమైన సర్వేలు కానీ కార్యక్రమాల నిర్వహణ కానీ మొత్తంగా భారం పడేది, నిర్వహించేది కార్యదర్శి పైనే, వున్న పంచాయితీ లోనే సమస్యల తో సతమతమవుతుంటే మళ్లీ కొత్తగా పలు శాఖల కార్యక్రమాల బాధ్యతలు వారి నెత్తినే పడటంతో ఇటు అధికారులకు సమాధానం చెప్పలేక మానసికంగా, అటు ప్రజల సమస్యలు తీర్చలేక ఆర్థికంగా నష్టపోతున్నారు. గ్రామ పంచాయితీ మల్టీ పర్పస్ ఉద్యోగుల పరిస్థితి జీతం తక్కువ పని ఎక్కువ గా ఉంది. పంచాయితీ లో ఉన్న అన్ని పనులు వారే చేయాల్సి వస్తుంది. ఇంతకుముందు పంచాయితీ సర్పంచులు వున్నప్పుడు సీజన్లను దృష్టి లో పెట్టుకొని దినసరి కూలీలను ఏర్పాటు చేసి గ్రామాల్లోని చెత్తా చెదారం, డ్రైనేజీ లు శుభ్రపరుచుట, దోమల మందు, గడ్డి మందు వంటివి వీధుల్లో, మురికి గుంటల్లో పిచికారి చేయించుట వంటి కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపించేవారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక మాంద్యం తో కూలీలను ఏర్పరచుకోలేక వున్నటువంటి మల్టీ పర్పస్ వర్కర్లనే అన్ని పనులకు వీధిలైట్లు వేసినా, డ్రైనేజీలు పూడిక తీసినా, వీధుల వెమ్మటి చెత్త కోసినా, ఆఖరికి వీధుల్లో ఎక్కడైనా జంతువు చనిపోయినా దానిని ఖననం చేయటానికి కూడా వారినే ఉపయోగించటంతో తీవ్ర పనిభారం తో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇంత చాకిరి చేసినా కానీ జీతాలు రాక కుటుంబ పోషణ భారమైపోతుందని, ఈనెల చివరితో మూడు నెలల జీతం పెండింగ్ లో ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సర్పంచ్ లు తమ బాధ్యతగా అప్పులు చేసి మరీ చేసిన అభివృద్ధి పనులు చేసినా ఇప్పటికీ నిధులు మంజూరు కాలేదు. వారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయితీలకు నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడపాలని, గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంజనీరింగ్ యాజమాన్యాలు డిమాండ్**



ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 20, ప్రభాతవార్త: యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 12 ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్లు సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలల ఫీ రీయింబర్స్మెంట్ టోకెన్ అమౌంట్ సుమారు 24 కోట్ల రూపాయలను వెంటనే ఇప్పించాలని వామపక్ష పార్టీల సెక్రటరీలను ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలవాలని నిర్ణయించారు.ఫీ రీయింబర్స్మెంట్ అనేది కళాశాలలకు సంబందించినది కాదని, ఇది కేవలం విద్యార్థులకు సంబందించిన అంశమని, రీయింబర్స్మెంట్ రావటం జాప్యం జరగటం వలన విద్యార్థులు మానసిక వత్తిడికి లోనవుతున్నారని, దానిని ప్రభుత్వం గ్రహించాలని కోరారు.ఫీ రీయింబర్స్మెంట్ వల్ల పేద, గ్రామీణ ప్రాంతాలను చెందిన విద్యార్థులు సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడి, కుటుంబాలు ఉన్నత స్థితికి చేరాయని అని తెలిపారు.ఫీ రీయింబర్స్మెంట్ లో అత్యధిక భాగం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలవే కావున హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాలను మినహాయించి మిగిలిన 8 జిల్లాలను రూరల్ జిల్లాలుగా భావించి కళాశాలల యాజమాన్యంతో కలిసి ప్రభుత్వంపై వత్తిడి తేవాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, మధర్ థెరిస్సా కళాశాల చైర్మన్ చలసాని సాంబశివరావు, శ్రీచైతన్య కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీదర్, ప్రియదర్శిని కళాశాల నవీన్, నేషనల్ డిగ్రీ కళాశాల భరత్, ధరిపల్లి కళాశాల కిరణ్, బొమ్మా కళాశాల రాజేశ్వరరావు, కె. ఎల్. ఆర్. కు చెందిన మణి, సాయిస్ఫూర్తి నుండి దాసరి ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ ఖలామ్ నుండి చావా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




# గ్రంథాలయ చైర్మన్‌కు మున్నూరు కాపు సంఘం సత్కారం

**- శెట్టి రంగారావు**



ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 20 ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన పసుపులేటి వీరబాబును మున్నూరు ఖమ్మం జిల్లాసంఘం జిల్లా నాయకులు శెట్టి రంగారావు ఘనంగా బుధవారం సత్కరించారు.. ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించి రానున్న కాలంలో మరింత అభివృద్ధి బాటలో పయనించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్నూరు కాపు నాయకులు పసుపులేటి దేవేందర్,మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య,చౌడం నరసింహారావు, సముద్రాల శ్రీనివాసరావు,జి శ్రీదేవి,దేవిశెట్టి వెంకటేశ్వరావు,చెరుకూరి పూర్ణచంద్రరావు, జి వి వి ఎల్ నరసింహారావు,సి హెచ్ విప్లవ్ కుమార్, భూపతి శ్రీనివాసరావు ,నాంపల్లి శంకరయ్య, వాకాటి రమేష్, ఆకుతోట ఉపేందర్, కోనేటి నారాయణ, జయప్రకాశ్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 22న పనుల జాతర ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- 20 మండలాల్లోని 571 గ్రామాలలో ఒకే రోజు పనుల జాతర నిర్వహణ**



ఖమ్మం, ఆగస్టు 20, ప్రభాతవార్త : ఆగస్టు 22న పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం, క్రొత్త పనులకు భూమి పూజ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు గాను "పనుల జాతర 2025" ను నిర్వహించుటకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలోని 571 గ్రామాలలో ఆగస్టు 22న "పనుల జాతర2025" నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టిన, చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు నిర్వహించనున్నామని అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా నియోజక వర్గాల పరిధిలో పాల్గొంటారని అన్నారు.నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్,"ఇందిరా మహిళా శక్తి – ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు పశువుల కొట్టం, కోళ్ళ, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింద వాన నీటి సంరక్షణభూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ప్రారంభోత్సవాలు, భూమి పూజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగులను, పారిశుధ్య కార్మికులను, హరిత సంరక్షకులను ఈ సందర్భంగా సన్మానిస్తామని, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పర్యావరణ అనుమతులు వచ్చేశాయ్...

**- సమస్య అంతా రెవెన్యూతోనే**

**- భూములు ఇచ్చిన రైతలకు పరిహారం ఎందుకు దక్కడంలేదు**


**- ప్రభావిత గ్రామాలను ఉంచుతారా. తీసేస్తారా**

**- పర్యావరణం, పరిహారంపై స్పష్టత ఇవ్వండి**

**- మణుగూరు ఓసీ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు, పలు రాజకీయ పార్టీల నాయకులు**



పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఆగస్టు20 : మణుగూరు ఓసీ విస్తరణ కోసం బుధవారం స్థానిక నేతాజీ సుభాష్ చంద్ర బోస్ స్టేడియం వేదికగా నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ స్థానిక నిర్వాసిత, ప్రభావిత గ్రామల అభిప్రాయాలకు సమాధానం లేకుండానే అనుమతులు వచ్చేశాయ్ అనే చందాన కార్యక్రమ నిర్వాహకులు ముగించడంపై స్థానిక ప్రజల నుంచి భారీ ఎత్తున నిరసన వ్యక్తమైంది. ప్రజాభి ప్రాయం సేకరణతో సంబంధంలేకుండా ఇప్పటికే అనుమతులు వచ్చేశాయ్ భూసేకరణలో రెవెన్యూ శాఖ మూలంగానే సమస్యలు తలెత్తున్నాయని సభలో పాల్గొన్న వ్యక్తులు అందరూ పేర్కొనడం గమన్హరం. పర్యావరణ పరిరక్షణ కోసం ఓపెన్ కాస్టు గనుల మూలంగా ఎదురవుతున్న సమస్యలను స్థానిక ప్రజల నుంచి సేకరించి పరిష్కారం చూపించే దిశగా కార్యక్రమం నిర్వహిచాల్సి ఉండగా అయిపోయిన పెళ్లికి భాజాలు వాయించారు అన్న చందాన నిర్ణయాలు అన్ని వారే తీసేసుకుని సభపెట్టాం..ప్రజలు హాజరయ్యారు. సభ కోసం ఇన్ని లక్షలు ఖర్చు అయిందని పేపర్లపై లెక్కలు రాసుకునేందుకు నిర్వహించిన చందంగా సభ మొత్తం ఓసీ నివేధిను హాజరైన గ్రామల ప్రజలకు చదివి వినిపించడంపై అధికారులు శ్రద్ధ చూపడం సభ జరిగిన తీరును నిర్వాసిత గ్రామల ప్రజలు తప్పు పడుతున్నారు. వాస్తవానికి ప్రజాభిప్రాయ సేకరణ సభలో తమ వాణి వినిపించేందుకు వచ్చిన కొద్దిపాటి నిర్వాసిత రైతులు మణుగూరు ఓసీ ప్రారంభ సమయంలో తమ దక్కని పరిహారం గురించి అధికారుల దృష్టికి తీసుకురాగా ఈ సభలో ఆ సమస్యలకు సమాధానం ఉండదని కేవలం పర్యావరణ సమస్యల వినతులు స్వీకరించి పరిష్కారం కోసం ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం మాత్రమే జరుగుతుందని అధికారులు తేల్చి చెప్పడం స్థానిక నిర్వాసిత రైతులను ఆగ్రహానికి గురిచేసింది. రాజుపేట గ్రామం మణుగూరుఓసీ ప్రారంభం నుంచి బొగ్గు రవాణా మూలంగా, బ్లాస్టింగ్ మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన అధికారుల దృష్టికి తీసుకువస్తున్న సందర్భంలో స్థానిక సింగరేణి యాజమాన్యం రెండు దశాబ్దాలుగా ఆ సమస్యల పరిష్కారం కోసం ఏం చేసిందో చెప్పలేక పోవడం ఈ సభలో మరో ప్రత్యేక అంశంగా పేర్కొనవచ్చు. సుమారు 80మంది రైతులు మణుగూరుఓసీ మూలంగా నిర్వాసితులై రెండు దశాబ్దాలుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని వేదికపై ఉన్న అధికారులకు విన్నవించేందుకు ఓ నేత ప్రయత్నించగా ఆ సమస్య రెవెన్యూదే తప్ప మాదికాదని అధికారులు బుకాయించే ప్రయత్నంచేశారు. ఈ సందర్భంలో భూములు ఇస్తున్నారు కాబట్టే ఓసీలు ప్రారంభమవుతున్నాయని, ఈ సమస్యకు అభిప్రాయ సేకరణలో తావులేదని ప్రకటించడం దారుణమని నేతలు పేర్కొన్నారు. మణుగూరుఓసీ విస్తరణ కోసం సభ నామమాత్రంగానే జరిగిందే తప్ప సంస్థ విడుదల చేసిన నివేధికలో అన్ని సమస్యలకు పరిష్కారం సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉంది. జల, వాయు, శబ్ద కాలుష్యాల నియంత్రణపై ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ఓసీ విస్తరణ ప్రాజెక్టు ప్రణాళిక సిద్ధంగా ఉన్నప్పుడు సమస్యల వినతులకు తావులేనప్పుడు ఏ ప్రయోజనాలు ఆశించి ఈ సభ నిర్వహించారో చెప్పాలని పలువురు నిర్వాసితులు ప్రభావిత గ్రామాల ప్రజలు సభకు హాజరైన పలు కార్మికసంఘం, రాజకీయ పార్టీల నేతలు సింగరేణిని ప్రశ్నించారు. అన్ని వాదనలకు, వేదనలకు మౌనం మాత్రమే వహించి సభ ప్రారంభం, సభ ముగింపులో మాత్రం స్థానిక సింగరేణి యాజమాన్యం కీలక పాత్ర పోషించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ముగిసింది. ఇక విస్తరణ ప్రారంభించడమే అన్న రీతిన హాజరైన ప్రజలను మభ్యపెట్టి, మోసగించి పంపించివేసింది. ఏదిఏమైనప్పటికీ నిస్వార్థంగా తమ వారసుల భావిజీవితాలను ఫణంగా ఇచ్చి సింగరేణి మనుగడను మరింత పెంచుతున్న మణుగూరు రైతులకు సరైన పరిహారం అందించి స్థానిక సింగరేణిలో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలకు పెద్దఎత్తున ప్రాధాన్యత ఇస్తే కన్నీటితో తమ వ్యవసాయలకు సెలవు చెబుతున్న రైతు కుటుంబాల్లో కొద్దోగొప్పో సంతోషాన్ని అందించినవారవుతారని పలువురు పేర్కొన్నారు.



# అభివృద్ధి పనులపై కలెక్టర్‌ను కలిసిన వైరా ఎమ్మెల్యే



ఖమ్మం ఆగస్టు 20, ప్రభాతవార్త: ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలిసి నియోజకవర్గ పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేసి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్. అభివృద్ధి పనులు నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టాలని అందుకు అవసరమైన ప్రతిపాదనలను వైరా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# పరిహారం రూ.30 లక్షలకు పెంచండి

**- ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

**- ఓబి కంపెనీల్లో నిర్వాసిత యువతకు ప్రాధాన్యత ఇవ్వండి**

**- మణుగూరు ఓసీ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణలో**

**పినపాక ఎమ్మెల్యే పాయం**



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20 ః

మణుగూరుఓసీ విస్తరణ కోసం సింగరేణి సంస్థ సేకరిస్తున్న పంట భూముల పరిహారాన్ని రూ.22.50 లక్షల నుంచి రూ.30 లక్షలకు పెంచాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం మణుగూరు ఓసీ విస్తరణ అనుమతులలో భాగంగా పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కోసం స్థానిక నేతాజీ సుభాష్ చంద్ర బోస్ స్టేడియంలో నిర్వహించిన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసీ నిర్వాసితులు స్థానికంగా ఎదుర్కోంటున్న పలు సమస్యలను అభిప్రాయ సేకరణకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బి.రవీందర్ దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి సంస్థ మణుగూరు ప్రాంతం కుగ్రామం నుంచి పట్టణంగా, పారిశ్రామీక ప్రాంతంగా విరాజిల్లడంలో ప్రధాన పాత్ర పోషించిందనడంలో ఏమాత్రం అనుమానం లేదన్నారు. అదే క్రమంలో సంస్థ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా రెండు పంటలు పండించుకుంటున్న రైతులు తమ భూములను త్యాగ చేసిన క్రమంలో పరిహారం అందించడం విషయంలో కానీ సింగరేణి నుంచి వెలువడుతున్న పలు కాలుష్య కోరలను భరించడంలో కానీ నిర్వాసితులుగా అనుభవిస్తున్న బాధలను పరిష్కరించాల్సిన బాధ్యత కూడా సింగరేణి సంస్థపైనే ఉన్నదన్న సంగతి గుర్తుపెట్టుకుని వ్యవహారించాలని ఆయన సూచించారు. భూములు కోల్పోయిన రైతులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సాన ప్రధాన బాధ్యత సింగరేణిపై ఉన్నప్పటికీ అది సాధ్యం కావడం లేదు కాబట్టి కనీసం నిర్ధారించిన పరిహారానికి బదులు మరింతగా పెంచి రూ. 30లక్షల వరకు ఎకరాకు పరిహారం చెల్లిస్తే రైతులు సంతోషంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మణుగూరు ఓసీ ప్రభావిత గ్రామాలుగా కాలుష్య కోరల్లో మగ్గుతున్న రాజుపేట, పీకే-1ఇంక్లైన్ ఏరియా, బాపనకుంటా, విఠల్‌రావునగర్ గ్రామాల్లో బ్లాస్టింగ్ సందర్భంగా ఇప్పటికే పలు నివాస గృహాల గోడలు నెర్రలు బాసి పైకప్పు కూలిపోయి నివాస యోగ్యం లేకుండా ఇబ్బంది పడుతున్నందున ఆయా గ్రామాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాయం సింగరేణికి హితవు పలికారు. నిర్వాసిత, ప్రభావిత గ్రామాల ప్రజల తరుపున ప్రజా ప్రతినిధిగా వారి తరుపున తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం తక్షణమే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బొగ్గు వెలికితీతలో భాగంగా సింగరేణి అభివృద్ధిలో భాగస్వామ్యులు ఆవుతున్న ప్రైవేట్ ఓబీ కంపెనీల్లో స్థానిక నిరుద్యోగ యువతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం ద్వారాలనే స్థానిక నిర్వాసిత రైతులకు సింగరేణి సంస్థ న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. బొగ్గు వెలికితీయడం ప్రస్తుత తరుణంలో జాతి ఇంధన అవసరాలను తీర్చడంలో ప్రముఖ పాత్రపోషించినట్లు అవుతుందన్నారు. బీటీపీఎస్ వెలుగులు మరింతగా విరజిల్లేందుకు స్థానికంగా ఉత్పత్తి అవుతున్న బొగ్గు నిరంతరంగా సరఫరా చేయడం ద్వారానే సాకారం అవుతుందన్న ఎమ్మెల్యే పాయం ఓసీల కోసం భూములు త్యాగం చేస్తున్న రైతులను ఉన్నతంగా గుర్తించాలని పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్డీసీ సుమతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, సింగరేణి అధికారులు, నిర్వాసిత గ్రామల ప్రజలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు సహాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు20 ః

మణుగూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో స్కూలు బ్యాగులు, పెన్నులు, నోటుపుస్తకాలను సహాయంగా అందజేశారు. మణుగూరు ఎంఈవో జి.స్వర్ణజ్యోతి చేతులమీదుగా 500 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఎస్ సంస్థ ప్రతినిధులు ఎ.పుల్లారావు, స్వామి, మల్లేశ్వరరావు, సురేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు20 ః** దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ దోమల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని దోమల నివారణకు దోమతెరలను వినియోగించాలని, యాంటీ లార్వ, దోమలమందు పిచికారీ చేయడం వంటి పనులు చేపట్టాలని అన్నారు. తొలుత వైద్యసిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్, డాక్టర్ పావని తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు 20 :

అశ్వాపురం మండలంలో మొండికుంట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ వద్ద మాజీ ఎంపిటిసి కమటం నరేష్ ఆధ్వర్యంలో రత్న,మాజీ ప్రధాని భారతరాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పార్టీ పెద్దలు తోట నాగయ్య కందాల వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమటం నరేష్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశానికి ఆధునికతకు నాంది పలికిన దూరదృష్టి కలిగిన నాయకుడని, దేశాన్ని సాంకేతిక రంగంలో ముందుకు తీసుకెళ్లడానికి చేసిన కృషి మరువలేనిదని తెలిపారు.



 ఆయన ప్రవేశపెట్టిన సాంకేతిక విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థ, యువతకు అవకాశాలు కల్పించడంలో చూపిన దృక్పథం నేటికీ ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు దేశంలో సమగ్రాభివృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని, ముఖ్యంగా గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, యువత శక్తీకరణకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమై ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయన చూపిన దారిలో నడుస్తూ ప్రజల సేవలో ముందంజలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు కొండబత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, పర్వత నరేష్ కొల్లు నర్సి రెడ్డి, కొమరం శ్రీను,ముస్కు వీరారెడ్డి, చిట్యాల సత్యనారాయణ, కొల్లు నర్సి రెడ్డి, మారోజు కృష్ణమాచారి, పాదూరి నర్సింహారెడ్డి, తోట నర్సయ్య, రమణారెడ్డి, రాంప్రసాద్ ,తిప్పారెడ్డి రామిరెడ్డీ తదిరులు పాల్గొన్నారు




# మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా మునుకోటి ప్రమీల

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు20 ః



తెలంగాణ పోరాట మలిదశ ఉద్యమకారుల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా మునుకోటి ప్రమీలను నియమించినట్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనమీద నమ్మకంతో తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొన్నందుకు గాను తనను రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు సామా అంజిరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోమంది మహిళలు తనతో పాటు తెలంగాణ సాధన ఉద్యమంలో పోరాటం చేసి తెలంగాణ రాష్టం వచ్చేందుకు కృషిచేశారని ఆమె తెలిపారు.

# ఘనంగా మాజీ ప్రధాన రాజీవ్ గాంధీ జయంతి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 20 ః



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 81వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు, కనకయ్య, కురం రవి, ఈశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పాల్వంచ రాములు, శ్రీను, కృష్ణ, సీతయ్య, వరలక్ష్మి, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు20 ః



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా లబ్ధిదారులకు రూ.1.15లక్షల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, కూచిపూడి బాబు, గణేష్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పట్టణంలో మంచినీటి సమస్య ఉండవద్దు..

**- మురుగు నీటి కాలువలను శుభ్రం చేయాలి..**

**- అధికారులు అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే**




**ఇల్లెందు, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

పట్టణ ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూడాలని, పైప్ లైన్ లీకేజీలు ఉంటే వెంటనే సరి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులలో ప్రతి సమస్యకు వార్డు అధికారి, మున్సిపల్ అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా మంచినీటి సమస్య ఉండవద్దని, ప్రణాళిక బద్ధంగా ప్రజలకు నిరంతరం మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, వీధిలైట్లన్నీ తప్పనిసరిగా వెలగాలన్నారు. వార్డులలో పిచ్చి మొక్కలు లేకుండా గడ్డి మందు చల్లాలని సూచించారు. ప్రతిరోజు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు అనారోగ్యానికి గురైతే వారిని వైద్యశాలకు పంపించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదనే భావన ప్రజల్లో ఉండవద్దని సూచించారు. ప్రతి వార్డులో అన్ని వీధిలైట్లు తప్పనిసరిగా వెలిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు. వివిధ ప్రాంతాల నుండి విధులకు వచ్చే సిబ్బంది వర్షాకాలం సీజన్ అయిపోయేంతవరకు స్థానికంగానే ఉండాలని కోరారు. బుగ్గ వాగు వలన ఇబ్బందులు పడే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆయా ప్రాంతాలలో లైటింగ్ ఏర్పాటు చేసి, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తాను త్వరలో మున్సిపల్ వార్డులలో పర్యటిస్తానని ప్రజల సమస్యలు లేకుండా చూడాలని, ఎవరైనా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటానన్నారు. శుభ్రమైన మంచినీటిని రోజు విడిచి రోజు సరఫరా చేయాలన్నారు. మిషన్ భగీరథ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. వార్డులలో తప్పనిసరిగా బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు. ప్రధానంగా పట్టణంలో కోతులు, కుక్కల బెడద తీవ్రంగా ఉందని, వాటి నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం పంపు కనెక్షన్ ఇవ్వాలని, ఆయా వార్డులలో వార్డ్ ఆఫీసర్ ఆ బాధ్యత తీసుకొని దరఖాస్తులను అధికారులకు అందజేయాలన్నారు. మున్సిపాలిటీలో రోడ్డు మరమ్మత్తులు ఉంటే వాటిని గుర్తించాలని కోరారు. వర్షాకాలం సీజన్ అయిపోయేంతవరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, డిఈ మురళీ, అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవాళికి మనుగడ..

**- వన మహోత్సవంలో ఎమ్మెల్యే కోరం..**



**ఇల్లందుటౌన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

మొక్కలతోనే మానవాళికి మనుగడ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం పట్టణంలోని 12,13 వార్డులలో ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కోరారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో కూడా మొక్కలను నాటి రోజు నీళ్ల పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, పింగళి నరేష్, మడుగు వెంకటలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభకు హాజరైన ఇల్లందు సిపిఐ నాయకులు..




**ఇల్లందు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, గాజుల రామారంలో ఈనెల 20 నుండి 22వ, తేదీ వరకు జరగనున్న క్రమంలో ఇల్లందు సిపిఐ శ్రేణులు బుధవారం హాజరయ్యారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి సుమారు 743 మంది ప్రతినిధులు హాజరయ్యారని పార్టీ ప్రతినిధులు తెలిపారు. మహాసభలో తొలుత పతాకావిష్కరణ చేసి, అమరవీరులకు నివాళులర్పించారు. ఈ మహాసభలో ఇల్లందు డివిజన్ నాయకులు, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యుడు మిరియాల రంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు కె. సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బందం నాగయ్య, పట్టణ, మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, నాయకులు గుగులోత్ రాంచందర్, బొల్లి కొమరయ్య, కమటం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం



**ఇల్లందు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

ఇల్లందు పట్టణ మండల దివ్యంగా అధ్యక్ష కార్యదర్శులు ముజాహిద్ నరసన్న లకు లబ్ధిదారులు సాయి ప్రవీణ్ స్వాయిల్ సాయికిరణ్ కుటుంబ సభ్యులు సన్మానించారు. దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసే ట్రై సైకిల్స్ పొందడంలో కృషి చేసిన వీరికి వారి సన్మానం చేశారు. ఇది ఇలా ఉండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశానుసారం జిల్లా వెల్ఫేర్ అధికారిని స్వర్ణలత లెనిన్ పర్యవేక్షణలో ఎంపికలు జరగగా అధికారులు వరప్రసాద్ నరేష్ ప్రవీణ్ లు అర్హులైన వారికి ట్రై సైకిల్ ని లబ్ధిదారులకు అందించారు. బ్యాటరీ సైకిల్స్ పొందడానికి ఇల్లందు పట్టణ మండల సాజన్ వికలాంగ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిన ముజాహిద్ అలియాస్ ఆటో సాజన్, నరసన్నలు, సంఘం కోశాధికారి శ్రీను లు ప్రత్యేక చొరవ చూపి అధికారులతో మాట్లాడి బ్యాటరీ ట్రై సైకిల్ పొందేందుకు కృషి చేసిన వీరికి లబ్ధిదారులు సాయి ప్రవీణ్ సాయి కిరణ్ లు వారిని శాలువాలతో గౌరవ పూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వికలాంగ శాఖ అధికారులకు, వికలాంగ సంఘం బాధ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# జాప్యం లేకుండా ఉద్యోగులకు సేవలు అందించాలి

***ఇల్లందు అర్బన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :*** సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఎలాంటి జాప్యం లేకుండా సేవలందించాలని డి.జి.యం. (పర్సనల్) అజ్మీర తుకారాం అన్ని శాఖల అధికారులకు సూచించారు. ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం వివిధ గనులు, విభాగాల మినిస్టీయల్ స్టాఫ్ లతో సమావేశం ఏర్పాటు చేసారు ఇందులో బాగంగా ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల టెర్మినల్ బెనిఫిట్స్, గృహ రుణాల రాయితీ, కారుణ్య నియామకాలు, మెడికల్ బోర్డు, కాంట్రాక్ట్ ఉద్యోగుల బ్యాంకు ఇన్సురెన్స్ వివరాలు తదితర సంక్షేమ పథకాలు, ఉద్యోగుల గైర్హాజరు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గనులు, డిపార్టుమెంట్ల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. దరఖాస్తు దారులకు నిత్యం సమాచారం అందిస్తూ, వేగం గా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేస్తూ పెండింగ్ దరఖాస్తులు లేని ఏరియాగా ఇల్లందు ని నిలపాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ బి.శ్యాంప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్,అజయ్, సంక్షేమ అధికారులు ఇక్బాల్ షరీఫ్, అశోక్, అన్ని విభాగాల మినిస్టీయల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులను రక్షించుకుందాం

**గుండాల ఆగస్టు 20 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ ముందు ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో కొమరం భీమ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసి ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావవేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మెంతెన సంజీవరావు లు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ హక్కులు, కార్పొరేటీకరణ, ఆపరేషన్ కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ ,పెసా తదితర ఆదివాసి చట్టాలు పరిరక్షించబడాలని, మావోయిస్టులు ,నక్సలైట్ల పేరుతో ఆదివాసి జాతి హననానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ పాశవిక నిర్బంధానికి వ్యతిరేకంగా ఈ నెల 24న వరంగల్ లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఆదివాసీ, ఇతర పీడిత ప్రజలు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీ సోరీ, మానవ హక్కుల కార్యకర్త,సామాజిక న్యాయవాది బేలబాటియా ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ నుండి జేవి చలపతిరావు, మాస్ లైన్ నుండి పోటు రంగారావు, జాన్ వెస్లీ (సిపిఎం) రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే, (సిపిఐ )రాష్ట్ర కార్యదర్శి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితర రాష్ట్ర ,జాతీయ స్థాయి నాయకత్వం పాల్గొని ప్రసంగించనున్నారని నాయకులు తెలిపారు. ఈ బహిరంగ సభ ప్రధానంగా మధ్య భారతంలోగల దండకారణ్య ప్రాంతంలోని ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో అణిచివేస్తున్న ఆదివాసీల ఉద్యమకారుల జీవించే హక్కును రక్షించుకోవాలని, బస్టర్ లో ఏర్పాటు చేసిన వందలాది సాయుధ బలగాల క్యాంపులను వెంటనే ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం విప్లవకారులతో శాంతి చర్చలను కొనసాగించాలని, తక్షణం కాల్పుల విరమణను ప్రకటించాలని, భారత రాజ్యాంగం ఆదివాసి లకు కల్పించబడిన హక్కులన్నింటినీ అమలు చేయాలని, 1996 పెసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం ఫిఫ్త్ షెడ్యూల్ లను రక్షించుకోవడానికి పోరాటం ద్వారానే సాధ్యపడుతుందని వక్తలు స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ , కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు..,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామటెంకి అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అరెం నరేష్, మండల కార్యదర్శి , లాలు సారయ్య, వట్టం కన్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ, చింతా వెంకటేశ్వర్లు తుడుందెబ్బ భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, రమణ బాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షుడు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోరం శాంతయ్య మండల కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈసం పాపారావు, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం నుండి గుగులోతు రామచందర్, తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, కొడెం వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, పూణెం శ్రీను రాష్ట్ర ప్రచార కార్యదర్శి, చింత వెంకటేశ్వర్లు, ఏఐటిఎఫ్ నుండి ఈసం కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి పరిషిక రవి, ఏ ఎస్ పి నుండి పూణెం రమణబాబు, పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి సుగుణ రావు, కాంగ్రెస్ బసవయ్య, ముత్తయ్య ,రమేష్, మేక సారయ్య, గొగ్గిల సాంబశివరావు, అరెం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

దమ్మపేట, ఆగస్టు 20 (ప్రభాతవార్త): భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల పరిధిలోనిగండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారెఆదినారాయణ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిఅర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ రాజీవ్ గాంధీభారతదేశ యువ ప్రధానమంత్రిగా ఆధునిక భారత నిర్మాణానికి పునాదివేశారన్నారు. సమాచారం సాంకేతిక రంగంలో నూతన మార్పులు తీసుకువచ్చివిద్యార్థులు యువతకు కొత్త అవకాశాలు అందించారన్నారు. ఆయన కళలే నేటిడిజిటల్ భారతానికి బలమైన పునాదిగా





మారాయన్నారు. గ్రామీణ ప్రాంతఅభివృద్ధికి పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

దమ్మపేటలో:

మండల కేంద్రం దమ్మపేటలో గల భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహానికికాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. రాజీవ్ గాంధీ జయంతిసందర్భంగా మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ మాట్లాడుతూరాజీవ్‌గాంధీ భారతదేశ యువ ప్రధానమంత్రిగా దేశాభివృద్ధికి విశేషంగాకృషిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జి చీకటిశ్రీనివాసరావు, మండల నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# పేట క్యాంప్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుక

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 (ప్రభాతవార్త): మండల కేంద్రం అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారతదేశ మాజీప్రధానమంత్రి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతివేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.



అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు పేదరిక నిర్మూలన, కమ్యూనికేషన్, టెక్నాలజీరంగాలకు గట్టి పునాదులు వేశారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆశయల సాధనకోసం పాటుపడుతూ, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరుతమవంతుక కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న 6 గ్యారంటీ లతోపాటు ప్రజా సంక్షేమకార్యక్రమాలను గ్రామాల్లో ఇంటింటికి తీసుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలోసుంకవల్లి వీరభద్రం, నండ్రు రమేష్, కంచర్ల బాబి, ఫణి, నరేష్, ప్రవీణ్,కృష్ణ, దారా రవి, గుమ్మల్ల గోపి, అశోక్ నార్లపాటి తదితరులుపాల్గొన్నారు.

# అనుమతులు లేని డీజే లపై పోలీసుల ఉక్కు పాదం

**డీజే లు పెడితే కేసులు నమోదు చేస్తాం**

**అన్ని రాజకీయ పార్టీలు, యువకులు పోలీసులకు సహకరించాలి**

గరిడేపల్లి, ఆగస్ట్ 20, ప్రభాతవార్త :మండలంలో అనుమతులు లేకుండా డీ జే లు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డీజే లు నిర్వహణలో ఉన్నతాధికారులు కఠినమైన ఆదేశాలను జారీ చేశారని తెలిపారు. వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని మండలంలోని డీజే నిర్వాహకులను బైండవరి చేసినట్లు ఆయన తెలిపారు. రెండు రోజుల క్రితం రాత్రి 10 గంటల 30 నిమిషాల సమయంలో మండలంలోని సర్వారం గ్రామంలో గంగమ్మ జాతర సందర్భంగా అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తున్న విషయంపై 100కు డయల్ చేసి ఫిర్యాదు చేశారని తెలిపారు. వెంటనే సర్వారం గ్రామానికి చేరుకొని డీజే నిర్వాహకులు షేక్ మోలాలి పై కేసు నమోదు చేసి డీజే కు ఉపయోగించిన ట్రాక్టర్ ని కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని అన్ని రాజకీయ పార్టీల



నాయకులు, యువకులు స్వచ్ఛంద సంస్థలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమతులు లేకుండా డీజే లు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామాలకు చెందిన వ్యక్తులు ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారులు డీజీలను రద్దు చేశారని, అయినా కొంతమంది నిరక్ష్యంతో అవగాహన రాహిత్యంతో చిన్న చిన్న పండుగలకు, వేడుకలకు డీజే లను వినియోగిస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత వేడుకలకు, దేవాలయాలకు సంబంధిం చిన వేడుకలకు ఎటువంటి అనుమతులు లేకుండా డీజే లు పెట్టవద్దని ఆయన సూచించారు. డీజే ల విషయంలో ఉన్న అధికారుల ఆదేశాల మేరకు రాజీ పడే ప్రసక్తి లేదని ఎట్టి పరిస్థితుల్లో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డీజే ల విషయంలో ప్రభుత్వం, ఉన్నత అధికారులు సీరియస్ గా వ్యవహరిస్తున్నట్లు ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పార్టీల నాయకులు, యువజన సంఘాలు, దేవాలయ కమిటీలు, చైర్మన్లు పరిస్థితిని అర్థం చేసుకొని అనుమతులు లేకుండా డీజే లు పెట్టేందుకు అవకాశం కల్పించవద్దని ఆయన కోరారు. మండలంలోని సర్వారం గ్రామంలో రాత్రి అనుమతులు లేకుండా డీజే పెట్టడంతో నిర్వాహకులపై కేసులు నమోదు చేసిన విషయాన్ని మండలంలోని అందరూ గుర్తించాలని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎవరు అనుమతులు లేకుండా డిజె పెట్టవద్దని ఆయన కోరారు. డీజే నిర్వహించే వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా, దానికి ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేస్తామని, ఎవరు కూడా డీజే వినియోగించేందుకు వాహనాలు పెట్టవద్దని ఆయన వివరించారు. రాబోయే వినాయక చవితి పండుగను కూడా డీజే లు వినియోగించకుండా ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ జరుపుకొని భగవంతుడి ఆశీస్సులు పొందాలని కోరారు.

## గంగానగర్‌లో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన సర్వే

మేళ్లచెరువు ఆగస్ట్ 20 ప్రభాతవార్త మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల గంగానగర్ కాలనీలో బుధవారం నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి అవాస్ యోజన సర్వే కార్యక్రమాన్ని, లబ్దిదారుల వివరాల సేకరణ, ఫేస్ రిజిస్ట్రేషన్ యాప్‌లో నమోదు చేసే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపివో కుడుముల జగదీష్‌కుమార్,గ్రామ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు లబ్దిదారులు,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులపై కొత్త చట్టం పార్లమెంట్ లోప్రవేశ పెట్టడం హర్షణీయం

చింతలపాలెం ( ప్రభాత వార్త) ఆగస్టు 20: దేశ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజాప్రతినిధులకై కొత్త చట్టాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో ప్రవేశ పెట్టడం హర్షణీయం అని బీజేపీ మండల అధ్యక్షుడు ప్రతిపాటి విజయ్ అన్నారు. ప్రధాన మంత్రి, మంత్రులు, ఏ ప్రజా ప్రతినిధి అయినా నేర చరిత్ర కలిగి 30 రోజులు జైలు పాలైతే మరుసటి రోజు పదవి ఊడిపోతుంది అనే చట్టం చరిత్రాత్మకం అన్నారు. ఈ చట్టాన్ని నిందించేవారు ఎవరైనా అవినీతి పరులు అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సామాన్య ప్రజలకు మాత్రమే శిక్షించే చట్టాలు ఉన్నాయన్నారు.




## నాగమణి చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు నివాళి



దమ్మపేట రూరల్ ఆగస్టు 21 ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమ నాయకురాలు తూత నాగమణి దశదినకర్మలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరావు, దిండిగల్ రాజేందర్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి కె .చంద్రశేఖర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పంపిన 5 లక్షల చెక్కులు కుటుంబ సభ్యులకు అందజేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నాగమణి చేసిన కృషి మరవలేనిదని ,అక్క చెల్లెలు అందరికీ ఆదర్శం అన్నారు. ఆమె లేకపోవడం పార్టీకి తీరని లోటు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, సొసైటీ మాజీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, దొడ్డ రమేష్ ,దారా యుగంధర్, అంకత ఉమామహేశ్వరరావు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట రూరల్ ఆగస్టు 20 ప్రభాతవార్త దమ్మపేట మండలం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను నేడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షుడు నల్లపు ప్రభాకర్ రావు మాట్లాడుతూ నేటి నుండి 24వ తేదీ వరకు మండల పరిధిలోని పెద్ద గొల్లగూడెం గ్రామంలో నిర్వహించే క్రికెట్ పోటీలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

## ఎఐయుకెఎస్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 20 ప్రభాతవార్త: ఈనెల 25,27 తేదీలలో మహబూబ్ నగర్‌లో జరుగుతున్న అఖిలభారత ఐకయ రైతు సంఘం(ఎఐయుకెఎస్) రాష్ట్ర ప్రథమ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను స్థానికిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు.ప్రచార పోస్టర్లను పలువురికి అందజేసిన అనంతరం రైతు సంఘం మండలకార్యదర్శి గొంది లక్ష్మణరావు, డివిజన్ నాయకుడు కంగాల కన్నయ్యలుమాట్లాడుతూ దేశంలో రైతాంగ పరిస్థితి అమ్మ బోతే అడవి, కొనబోతే కొరవిలాతయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పలు సమస్యల సాధనలో భాగంగామహబూబ్ నర్‌లో జరుగు రాష్ట్ర సభలను జయప్రదంచేయాలని రైతులను కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ మండల కార్యదర్శులుగోకినేపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, పార్టీ నాయకులు కంగాల వెంకటేశు,కృష్ణ, సోడెం లక్ష్మయ్య, తుర్రం జానకి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని వినాయకపురం పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయంకలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.గురువారం 33కెవి విద్యుత్ లైన్ మరమ్మత్తుల నేపథ్యంలో వినాయకపురంపరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 8గంటల నుండి విద్యుత్ అంతరాయం కలుగుతుందని కావున ప్రజలు సహకరించాలని పేర్కొన్నారు.

# ..రైళ్ళను పునరుద్ధరించాలని కోరుతూ రైల్వే జీఎం కు ఎంపీ లేఖ

*కారేపల్లి: ఆగస్టు 20 ప్రభాతవార్త*

కారేపల్లి జంక్షన్ మీదుగా భద్రాచలం రోడ్డు నుండి డోర్నకల్ జంక్షన్ మార్గంలో నడిచే రైళ్ళను పునరుద్ధరించాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే జీఎం కు లేఖ రాశారు. ఇటీవల ఎంపీ కారేపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంగా సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి రైళ్లను పునరుద్ధరించాలని ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి వినతి పత్రం అందజేయడంతో పాటు సమస్య పరిష్కరించాలని విన్నవించారు. ఈ క్రమంలో స్పందించిన ఎంపీ పూర్తి వివరాలతో రైల్వే జీఎం కు లేఖ రాశారు.కరోనా సమయంలో డోర్నకల్ జంక్షన్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడిచే రైళ్లను రైల్వే శాఖ రద్దు చేయగా కరోనా తర్వాత కాజీపేట మణుగూరు, డోర్నకల్ జంక్షన్ భద్రాచలం రోడ్డు మధ్యలో నడిచే రైళ్లను ఐదు సంవత్సరాలు పూర్తయినా నేటికి పునరుద్ధరించలేదని కారేపల్లి కి చెందిన సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఎంపీ రఘురాం రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.అలాగే ప్రస్తుతం నడుస్తున్న మిగతా రైళ్లకు కూడా రైల్వే శాఖ పోచారం,గాంధీపురం,చీమలపాడు,తడికలపూడి, బేతంపూడి స్టేషన్ల లో హాల్టింగ్ తీసివేసిందని ప్రస్తుతం నడుస్తున్న ఈ రైళ్లకు ఈ స్టేషన్ల లో హాల్టింగ్ ఇవ్వాలని సురేందర్ రెడ్డి ఎంపీకి వినతిపత్రం ఇచ్చారు... ..స్పందించిన ఎంపీ రఘురాం రెడ్డి రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలని, భద్రాచలం రోడ్డు డోర్నకల్ జంక్షన్ మధ్యలో ఉన్న అన్ని స్టేషన్లలో అన్ని రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని జిఎంకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా మాదారం రోడ్డులో కారేపల్లి నుండి ఇల్లందు,గాంధీపురం వద్ద గల గేట్ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని, భద్రాచలం రోడ్డు నుండి తిరుపతి కి ప్రతిరోజు ఎక్స్ ప్రెస్ రైలు నడపాలని కోరుతూ రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలుస్తానని ఎంపీ తెలిపారని సామాజిక కార్యకర్త సురేందర్ రెడ్డి తెలిపారు.

# స్పెషలాఫీసర్ల పాలనలో చెత్తకుప్పలుగా మారిన గ్రామాలు..

*కొణిజర్ల ఆగస్టు 20 ప్రభాత వార్త:*

గ్రామాల్లో ఎక్కడి కక్కడ పారిశుధ్యం అస్తవ్యస్తమై చెత్తకుప్పగా మారుతూ, దుర్గంధం వెదజల్లుతూ దోమలకు నిలయాలై ప్రజలపై ప్రతాపం చెప్పడంతో వైరల్ జ్వరాలు, తదితరుల వ్యాధులు సోకి మంచాన పడుతూ, చస్తున్నా కూడా అధికారులు పట్టించుకున్న జాడే లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) మండల జనరల్ బాడీ సమావేశం కామ్రేడ్ చింతపల్లి ప్రసాద్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో స్పెషలాఫీసర్ల పరిపాలనలో గ్రామపంచాయతీలు చెత్తకుప్పలుగా మారాయని విమర్శించినారు. ఇటీవల కాలంలో కురిసినటువంటి అధిక వర్షాలు వలన దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. అయినా అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు.



గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిధులు లేవనేటటువంటి నెపంతో గ్రామాల్లో వీధిలైట్లు వేయించడం గాని డ్రైనేజీలు శుభ్రపరచడం గాని బ్లీచింగ్ చల్లడం గానీ దోమల నియంత్రణ కొరకు ఫాగింగ్ చేయడం గాని కనీసమైనటువంటి కార్యక్రమాలు చేపట్టడం లేదు. కొనిజర్ల మండలంలో డెంగ్యూ వ్యాధి లక్షణాలతో సుమారు ఇప్పటికే ఐదుగురు చనిపోవడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచే దాని కొరకు విస్తృతమైనటువంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డిమాండ్ చేస్తున్న అని అన్నారు. అంతేకాదు గత పదిహేను రోజుల నుండి కురుస్తున్నటువంటి వర్షాలకు పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రధానంగా పెసర,పత్తి పంటలు తీవ్రంగా నష్టపోయాయి భూమిలో ఉన్నటువంటి నత్రజని అధిక వర్షాల వల్ల కొట్టుకుపోయి పంటలు వెలవెల బోతున్న సందర్భంలో రైతులు యూరియా బస్తాల కోసం సొసైటీల ముందు రోజులు తరబడి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యల పట్ల తక్షణమే అధికారులు స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, బోయినపల్లి శ్రీనివాసరావు, మోత్కూరు వెంకటేశ్వరరావు, జోనబోయిన అంజయ్య, తాళ్లపల్లి విజయ, పగిడిపల్లి కాటయ్య,భానోత్ హరిచంద్, పుల్లూరు వెంకటేశ్వర్లు, తేజావత్ సీతారాములు, షేక్ అఫ్జల్, ధారగాని రాములు, నాగేశ్వరరావు, మైబూబ్ అలీ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యను పరిష్కరించాలి



*కామేపల్లి,ఆగస్టు 20 ప్రభాత వార్త :*

కామేపల్లి మండలంలో పోడు భూముల సమస్యను పరిష్కరించి సాగుదారులను ఆదుకోవాలని కోరుతూ హైదరాబాద్ బి ఆర్ కే భవన్ లో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రామ్ రెడ్డి,రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,భూ భారతి చట్టం రూపకర్త భూమి సునీల్,మాజీ ఎమ్మెల్సీ రైతు కమిషన్ సభ్యులు రాములు నాయక్ ని మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం కలిసి లిఖితపూర్వకంగా విన్నవించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డెరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మండల కిసాన్ సెల్ అధ్యక్ష లు వరికొల్లు సైదులు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్ల వేణు,మండల కాంగ్రెస్ నాయకులు దేవుండ్ల రామ కృష్ణ,బత్తుల ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ రంగాన్ని పరిచయం చేసిన మహానేత రాజీవ్ గాంధీ

*కామేపల్లి,ఆగస్టు 20 ప్రభాత వార్త :*

భారతదేశానికి ఐటీ రంగాన్ని పరిచయం చేసిన మహానేత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్ నాయకులు, లింగాల మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి అన్నారు.మండల కేంద్రమైన కామేపల్లి లో బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పార్టీకి, దేశ ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశానికి నూతన వరవడిని సృష్టించిన మహానేత రాజీవ్ గాంధీని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు.రాజీవ్ ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపుని చ్చారు.

## విద్యార్థులకు యూనిఫామ్ టీ షర్ట్స్ అందజేత



*కామేపల్లి,ఆగస్టు 20 ప్రభాత వార్త:*

పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ టీ షర్ట్స్ ను బుధవారం అందజేశారు. బర్లగూడెం ఉద్యోగ సంఘం పక్షాన రూ.20,000,మహేందర్ జైన్ కుటుంబం రూ. 8000,పూర్వ విద్యార్థులు రూ. 2000 ల ఆర్థిక సహాయం అందుకుగాను అందించడం జరిగింది. గత సంవత్సరం పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎన్. కోటేశ్వరమ్మ ను శాలువతో సత్కరించడం జరిగింది.పాఠశాల సిబ్బందినికూడా అభినందిచారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ బర్లగూడెం ఉద్యోగ సంఘ అధ్యక్షులు బానోత్ వీరు నాయక్, ప్రధాన కార్యదర్శి పాపాలాల్, సంఘ వ్యవస్థాప కులు బాలు నాయక్, నాయకులు రామారావు,రవి, పొన్నెకల్ గ్రామ పెద్దలు వడి యాల కృష్ణారెడ్డి,కోదాటి శ్రీనివాస్,వల్లభనేని అశోక్, పాల్గొన్నారు.

## గోవింద్రాల బంజర ఎస్సీ కాలనీలో తక్షణమే రోడ్డును నిర్మించాలి

*కామేపల్లి,ఆగస్టు 20 ప్రభాత వార్త:*

గోవింద్రాల బంజర ఎస్సీ కాలనీలో రహదారిని నిర్మించి కాలనీవాసుల కష్టాలను తొలగించాలని సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు.బుధవారం ఆ కాలనీలో పర్యటించారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షాలకు దారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నా ఆ కాలనీవాసులను అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో జి.రవీందర్, స్థానిక పంచాయతీ కార్యదర్శికి విన్నవించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పరి సూర్య నారాయణ,వెంకటేశ్వర్లు,సత్యనారాయణ,రమణమ్మ,రామ్మూర్తి, పాల్గొన్నారు.




## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజే



*కారేపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి లో తెలుగు లెక్చరర్ గా పనిచేస్తున్న సుధారాణి సహకారంతో స్టడీ మెటీరియల్లు ఇంటర్ విద్యార్థులకు వితరణగా అందజేశారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా లెక్చరర్ సుధారాణి 6000 రూపాయలతో స్టడీ మెటీరియల్ అందజేయడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల కోసం పోటీ పరీక్షలకు అనుగుణంగా కళాశాలలో అధ్యాపక సిబ్బందితో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించే క్రమంలో దాతల సహకారం ఎంతో ఉందన్నారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తమ వంతు చేయూతను అందించేందుకు కళాశాల సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.. తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా విద్యార్థులు నడుచుకోవాలని ఉత్తమ ఫలితాల సాధనకై శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి శేషు ప్రసాద్ తమ్మిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ రంగంలో వినూతన మార్పులు తెచ్చిన రాజీవ్ గాంధీ



*కారేపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త*

కంప్యూటర్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి నేడు దేశానికి దిక్సూచి అయిన రాజీవ్ గాంధీ ప్రజల మదిలో స్థిర స్థానాన్ని పొందారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ కాంగ్రెస్ నేతలు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో బుధవారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు రాజీవ్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేతల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్థానిక ప్రభుత్వాలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకుకృషిచేసిన వ్యక్తి అని కొనియాడారు.రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకురాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేసిన అసలు సిసలైన గాంధీయవాది రాజీవ్ గాంధీ అని, దేశంలో ఎలక్ట్రానిక్, సమాచార విప్లవానికి ఆయనే శ్రీకారం చుట్టారు అన్నారు. నేడు ప్రతి ఇంట్లో టీవీ, ప్రతి ఒక్కరి చేతిలో సెల్ ఫోను ఉన్నాయంటే దీనికి కారకుడు రాజీవ్ గాంధీయేనని తెలిపారు. ఆయన జీవించింది కేవలం 47 సంవత్సరాలే అయినా ఎన్నాళ్లు జీవించామని కాదు... జీవించిన కాలంలో ఏమి చేశాము అన్నది ముఖ్యమన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల ఇమ్మడి తిరుపతిరావు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు సురేందర్ మణి యార్ వీర ప్రతాప్ టోన కారేపల్లి టౌన్ అధ్యక్షుడు పోలగాని శ్రీనివాసరావు డేగల ఉపేందర్ తాజుద్దీన్ గుగులోత్ భీముడు అడప పుల్లారావు మల్లేష్ యాదవ్ ఎండి అనీఫ్ షరీఫ్ మజీద్ ఖాన్ షేరు తొగర శ్రీను సంగు నాగయ్య ఠాగూర్ పాల్గొన్నారు

## పాస్ బుక్ నిబంధనలతో ముడి పెట్టకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలి

*పెనుబల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

పాస్ బుక్ నిబంధనలతో ముడి పెట్టకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ అన్నారు. బుధవారం మండల పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జులైలో రావాల్సిన యూరియా రాకపోవడం వల్ల ఆగస్టులో అరకొరా యూరియా సరఫరా వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వాటాకు రావలసిన యూరియాను రాకుండా అడ్డుకోవడం సరైనది కాదన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు కలిగిన రైతులతో పాటు కౌలు రైతులకు కూడా వారి పంటలు కాపాడుకునేందుకు తక్షణమే యూరియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సేంద్రియ ఎరువుల వాడకం పేరుతో రాష్ట్రాలకు రావాలసిన



ఎరువులను విడుదల చేయకుండా తొక్కి పట్టడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, చిమటా విశ్వనాథం, ఖండే సత్యం, నాగమణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

*తల్లాడ, ఆగస్టు 20 ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని యూఎస్ పిసి భాగస్వామ్య సంఘమైన తెలంగాణ ప్రభుత్వం టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు కోరారు. టిపిటిఎఫ్ మండల కమిటీ సభ్యులతో కలిసి మండలంలోని వివిధ పాఠశాలలను బుధవారం ఆయన సందర్శించి ఉపాధ్యాయ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23న హైదరాబాద్ లో తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్నాయని, ఐదు డిఏలు పిఆర్సి పెండింగ్ లో ఉన్నాయని, జిపిఎఫ్ లోన్ సొమ్ము, టీఎస్జిఎల్ఐ పేమెంట్స్, మెడికల్ రియంబర్స్మెంట్ సొమ్ము గత రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ రూపొందించి, బదిలీలు ప్రమోషన్లు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యను ఒకే యాజమాన్యం కిందకు తీసుకు రావాలని, అన్ని రకాల హాస్టళ్లలో ఒకే



రకమైన మెనూ ప్రకారం విద్యార్థులకు ఒకే రకమైన ఆహారం అందించాలని అన్నారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 23న హైదరాబాద్ లో జరిగే ధర్నా లో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ పర్యటనలో మండల నాయకులు ఇమ్మానియాల్ రాజు, పుల్లయ్య, అనంతరాములు , గోపాల్, ఉషారాణి, సౌభాగ్యం, రమాదేవి, శివ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు సమాజ మార్పుకు పునాదులు

**- దాతల సహకారంతో పాఠశాలకు మౌలిక వసతులు, స్టేషనరీ అందజేత**

*కల్లూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని యుపిఎస్ మర్లపాడు పాఠశాల యందు బుధవారం తోపుడు బండి ఫౌండేషన్, మాచినేని శేఖర్, రావూరి రవీంద్ర సహకారంతో పాఠశాలకు వివిధ మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు స్టేషనరీస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే ప్రగతికి తొలి మెట్టు అని జ్ఞానంతో తలెత్తుకొనేలా చేసే ఊరి వారసత్వ చిహ్నాలు అని మన ఊరి పిల్లల్ని ఉన్నత శిఖరాలకు పంపుతున్న విజయ సోపానాలు అని, నాణ్యమైన విద్యనందించే ఇటువంటి పాఠశాలకు ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వడం మన అందరి బాధ్యత అని, మన ఊరి బడిని మనమే కాపాడుకోవాలని, ఇది మన ఆస్తి అని కొనియాడారు. తోపుడు బండి ఫౌండేషన్ అధినేత స్వర్గీయ సాదిక్ ఆలీ సతీమణి ఉషా సాధికారి సహకారంతో పాఠశాలలోని విద్యార్థులందరికీ నోట్ బుక్స్, డ్రాయింగ్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళు, పలకలు, బ్యాగులు మొదలగున్నవి



విద్యార్థులకు అందజేయడం జరిగింధి. అలాగే మాచినేని శేఖర్ సహకారంతో వారి మాతృమూర్తి మాచినేని విజయలక్ష్మి జ్ఞాపకార్థం సుమారు 20 వేల రూపాయలు వెచ్చించి పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరించడం జరిగింది. అలాగే రావూరి రవీంద్ర సహకారంతో వారి మాతృమూర్తి కీ.శే రావూరి నీలమ్మ జ్ఞాపకార్థంగా సుమారు పదివేల రూపాయలను వెచ్చించి జాతీయ నాయకుల చిత్రపటాలను పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు మాచినేని రమాదేవి, రావూరి రవీంద్ర, తోపుడు బండి ఫౌండేషన్ అధినేత కిషోర్ దత్త , పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సోమల నాయక్, గ్రామ పెద్దలు చిమిరాల సురేష్, బండి వీరబాబు, సీతారామరాజు, ఉపాధ్యాయులు కే హరి బాబు, జి. గుత్యా, ఏ. పుల్లయ్య, ఎమ్. రోజా, ఎమ్. అనూషా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లకు పారితోషకం అందించాలి

*కల్లూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త:*

ఎన్యుమరేటర్లకు అందించాలని కోరుతూ ఎంపీడీవో చంద్రశేఖర్ కు మెప్మా పర్సన్ లు, వివో ఏలు వినతి పత్రం అందించారు. 2024 నవంబర్ నెలలో సమగ్ర కుటుంబ సర్వే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపీడీవో సమీక్ష సమావేశంలో వివోఏలు, మెప్మా రిసోర్స్ పర్సన్లు తప్పనిసరిగా సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొని సర్వేను పూర్తిస్థాయిలో అందించాలని కోరడంతో ఈ సర్వేను నవంబర్ డిసెంబర్ నెలలో పూర్తి చేసి ప్రభుత్వానికి అందించడం జరిగిందని ఆ సర్వే ప్రకారం ప్రభుత్వం ఇస్తానన్న పారితోషకం తప్పనిసరిగా అందించి ఆదుకోవాలని కోరారు. ఇంటింటికి తిరిగి బాధ్యతాయుతంగా ప్రభుత్వం అప్పజెప్పిన విధంగా సర్వేను ఎలాంటి తప్పిదాలు లేకుండా సర్వేను పూర్తిస్థాయిలో నిర్వహించామని, ఆ సర్వే ప్రకారం ప్రభుత్వం ఇస్తానన్న పారితోషకాన్ని అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా రిసోర్స్ పర్సన్ లు ,ఐకెపి వివో ఏ లు, రమాదేవి లక్ష్మి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-8 తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ**




**తల్లాడ, ఆగస్టు 20 ప్రభాతవార్త:** సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఎస్ఐ వెంకటకృష్ణ విజ్ఞప్తి చేశారు. బుధవారం తల్లాడ మండల కేంద్రంలో ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల స్థానిక ప్రజలకు ఎస్ఐ వెంకటకృష్ణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ అమాయకులను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు అనేక విధాలుగా ప్రజలను మోసం చేసి అక్రమాలకు పాల్పడుతున్నారని, వీటిలో భాగంగా ఓటీపీలు పంపిస్తూ ఫలానా బ్యాంక్ నుంచి చేశామని, ఫలానా సర్వీస్ నుంచి చేస్తున్నామని మీకు వచ్చిన ఓటీపీ మాకు పంపించండి అంటూ ఓటిపి ని తెలుసుకుని వారి బ్యాంక్ ఖాతాలో ఉన్న నగదును ఖాళీ చేస్తున్నారని అపరిచిత నెంబర్ల నుంచి ఫోన్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా ఎవరికి ఓటీపీలు చెప్పకూడదని అన్నారు. ఈ ఆన్లైన్ మోసాలకు తోడు ఏఐ టెక్నాలజీ డెవలప్ అయిందని, దాని ద్వారా మీ పిల్లల మొబైల్స్ తో గాని, మీ పిల్లల వాయిస్ లతో గాని ఫోన్లు చేసి మిమ్మల్ని మభ్యపెట్టి మీ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేస్తారని, అలాంటి ఫోన్ కాల్స్ ను గుడ్డిగా నమ్మవద్దని అన్నారు. అలాగే ప్రస్తుత కాలంలో యువత బెట్టింగ్ లు అంటూ పెడదారిన వెళ్తున్నారని, ఫోన్ల ద్వారా బెట్టింగ్ యాప్ లను డౌన్లోడ్ చేసుకొని లక్షల్లో డబ్బులతో పాటు కొంతమంది యువకులు ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఇలాంటి బెట్టింగ్ యాప్ లకు దూరంగా ఉండాలని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటకృష్ణ తో పాటు పోలీస్ శాఖ సిబ్బంది, ప్రజలు, స్థానిక దుకాణదారులు పాల్గొన్నారు.




## సింగరేణి కాలనీలో వాకింగ్ ట్రాక్ సిమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయండి

**- జిఎంకు వినతి పత్రం ఇచ్చిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్**

*సత్తుపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త:*



సత్తుపల్లి లోని సింగరేణి పీవీ నరసింహారావు కాలనీ నందు వాకింగ్ ట్రాక్, సిమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు కి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ బుధవారం వినతి పత్రం అందించారు. కొత్తగూడెం ఏరియాలోని పి.వి నరసింహారావు కాలనీ లో దాదాపు 350 మంది సింగరేణి కుటుంబాలు నివసిస్తున్నాయని వీరికి వాకింగ్ ట్రాక్ స్విమ్మింగ్ పూల్ లను కట్టించాలని,ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మెమొరాండం అందజేయడం జరిగింది దాని రజాక్ తెలిపారు.అందుకు కొత్తగూడెం ఏరియా జిఎం సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారని రజాక్ తెలిపారు. రఘువీర్ ను పరామర్శించిన ఐఎన్టియుసి బృందం... సత్తుపల్లి జేవిఆర్ఓసి లో ఈపి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ రఘువీర్ ఇటీవల అనారోగ్యం కారణంగా హైదరాబాద్ ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఐఎన్టీయూసీ బృందం బుధవారం ఆయన స్వగృహంలో కలిసి పరామర్శించిఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్, నాగ ప్రకాష్, సీతారామరాజు ఫీట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ,నాగేశ్వరావు, కోటి రత్నా కుమార్ భాను కమల్ నరేందర్ సందీప్ సదానందం కొప్పుల కుమార్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## విఎం బంజర్ బస్టాండ్‌లో పారిశుద్ధ్య పనులు

*పెనుబల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:*



విఎం బంజర్ బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు పారిశుద్ధ్య పనులను బుధవారం నిర్వహించారు. చాలా కాలంగా తిరువూరు రోడ్డు వైపు ఉన్న డ్రైనేజీను శుభ్రపరచకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందని, ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఆదేశానుసారం బస్టాండ్ కంట్రోలర్ మేరుగు.రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జెసిబి తో కాల్వను పూడిక తీయించి ట్రాక్టర్లు ద్వారా మట్టిని తరలించారు.

## అధ్వానంగా మారిన ప్రధాన రహదారులు.!చోద్యం చూస్తున్న అధికారులు.

.తిరుమలాయపాలెం, ఆగష్టు 20 (ప్రభాత వార్త)
తిరుమలాయపాలెం మండలంలో జూపెడ నుండి రఘునాథపాలెం వెళ్ళే రహదారి అధ్వానంగా మారింది. ఆ రహదారిపై వెళ్లే వాహనదారులు గుంతల రోడ్లపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటూనే బిక్కు బిక్కు మంటూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ప్రమాదకరంగా ఉన్న ఆ రోడ్లపై వాహనాలల్లో ప్రజలు ప్రయాణం కొనసాగిస్తూనే ఉన్నప్పటికీ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆందోళనకు గురవుతున్నారు. ప్రయాణికులే కాకుండా రైతులు, రైతు కూలీలు కూడా ఆ రోడ్లపై వారి పంట పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. రైతుల పొలాల్లోకి వెళ్లాలంటే అది ప్రధాన



రహదారి ఆ రహదారులలోనే మోకాళ్ళలోతు గుంతలు ఉండడంతో రోజువారి కూలి పనులు చేసుకొని బ్రతికే మహిళలు సైతం ఇబ్బంది పడుతుంటే, వాహనాలు నడిపే వారు ఆ గుంతలను తప్పించే క్రమంలో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఆటో ప్రయాణికులతో వెళ్తున్న సమయంలో జూపెడకు రఘునాధపాలెం కు మధ్యలో ఉన్న మట్టి రోడ్డు లోతుగా ఏర్పడిన గుంతలో పడడంతో ప్రమాదం జరిగే పరిస్థితి ఏర్పడిన సమయంలో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారని గ్రామస్తులు తెలిపారు.ఈ రహదారిలో ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ మరమ్మతులు చేయాల్సిన అధికారులు, పాలకుల చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే రోడ్లు అధ్వాన్నంగా తయారైతున్నాయని, ఇప్పటికే ఇటీవల కురుస్తున్న వర్షాలకు సుబ్లేడు, బంధంపల్లి, మేడపల్లి వంటి గ్రామాలలో రోడ్లపై ప్రయాణించాలంటే ప్రయాణికులు, ప్రజలు నరకం చూస్తున్నామని ఆవేదన చెందుతున్నారు. పెద్ద ప్రమాదాలు జరగకముందే పాలకులు, అధికారులు దృష్టి సాధించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## నవ భారత నిర్మాణానికి పునాది రాజీవ్ గాంధీ

కూసుమంచి, ఆగష్టు 20 (ప్రభాతవార్త) :
భారతదేశానికి ఆధునిక సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీయేనని సీనియర్ శాసనసభ్యుని క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండలకేంద్రంలోని రాజీవ్ చౌక్ లో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ పునాది వేశారని, కంప్యూటర్, టెలికాం విప్లవం ద్వారా దేశంలో ఐటీ రంగాన్ని, గ్రామ గ్రామానికి టెలిఫోన్ సదుపాయాన్ని కల్పించి సాంకేతిక విప్లవానికి నాంది పలికారని



తెలిపారు. సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడానికి, దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు రాజీవ్ గాంధీ చేసిన కృషి ఎప్పటికి మరవలేమని శ్రీనివాసరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మట్టే గుర్వయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హఫీజుద్దీన్, మాజీ ఎంపీపీలు యడవల్లి ముత్తయ్య, వెంకటరెడ్డి, గోపాలరావు, టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, సీనియర్ నాయకులు మంకెన శ్రీనివాస్, బొల్లికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకన్న, బానోత్ పీర్యానాయక్, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, రేలా ప్రదీప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ శరత్, చెన్ను వెంకటరమణ, బెల్లంకొండ కిరణ్, భుపాల్ రెడ్డి, షేక్ నాగుల్ మీరా, కందుల వెంకన్న, బొంగా నాయక్, కాంతారావు, కన్నెబోయిన నాగేశ్వరావు, రామారావు, పవన్ రెడ్డి, భీష్మా చారి, సైదులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో కూసుమంచి ప్రభుత్వ కాలేజీకి ద్వితీయ బహుమతి

కూసుమంచి, ఆగష్టు 20 (ప్రభాతవార్త) :
జిల్లాలోని ఇరవై ఒక్క ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు తెలంగాణ రాష్ట్ర ఎడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా క్విజ్ పోటీలో కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ద్వితీయ బహుమతిని బుధవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపాల్ వీరభద్రం పర్యవేక్షణలో అధ్యాపకులు, ఈ పోటీల్లో విద్యార్థులు అంతోటి కోమలి, రాము, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించుటకు ఇలాంటి క్విజ్ పోటీలు ఉపయోగపడతాయని, భవిష్యత్తులో మరిన్ని పోటీలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ద్వితీయ బహుమతి రావడంపట్ల గ్రామస్తులు, మండలవాసులు హర్షంవ్యక్తం చేశారు.

## యూఎస్పీసీ ధర్నా విజయవంతం చేయండి

కూసుమంచి, ఆగష్టు 20 (ప్రభాతవార్త) :
ప్రభుత్వ ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా కనీస స్పందన లేదని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.వెంగళరావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని వనరుల కేంద్రంలో బుధవారం టీపీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలను చర్చల పేరుతో కాలయాపన చేస్తూ ప్రభుత్వం తన ఉదాసీనత వైఖరిని అవలంభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వేసిన చందంగా మారిందని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పటానికి బదులు రికార్డులు, రిపోర్టులకే సమయం వృధా అవుతుందని, దీన్ని సవరించి, విద్యా బోధనకే ఎక్కువ సమయం కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 23 జరిగే చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి జిల్లా బాధ్యులు జి.మల్లయ్య, టీ.రామకోటి, మండల అధ్యక్షులు యాకయ్య, నాయకులు భద్రు, నరసింహారావు, స్వరూప, శంకర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీ కార్డులు అందజేసే దాతలు



కూసుమంచి, ఆగష్టు 20 (ప్రభాతవార్త) :
ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు గ్రామంలోని దాతలు సహకరించి వారి ఉన్నతికి పాటుపడాలని మండల విద్యాశాఖాధికారి రామాచారి అన్నారు. బుధవారం మండలంలోని ముత్యాలగూడెం ప్రాథమికోన్నతపాఠశాలలో విద్యార్థులకు దాతలు శీగ వృశాలి, తల్లిదండ్రులు సూరి, స్వాతిలు విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీకార్డులను వితరణగా అందజేశారు. పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఈవో బీవీ రామాచారి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం దాతలు సహకరించాలన్నారు. ప్రభుత్వం చేసే దానికి, గ్రామస్తులు ముందుకు వచ్చి పాఠశాల ఉన్నతికి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థుల ఉన్నతికోసం ఇంకా సహాయసహకారాలు అందించాలని కోరారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సిబ్బందికి పరిశుభ్రత పాటిస్తూ భోజనం వడ్డించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామాచారితో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారి, దాత తండ్రి పెద్ది మల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



నేలకొండపల్లి, ఆగష్టు 20 (ప్రభాతవార్త) :
ఎరువుల కృత్రిమ కొరత డీలర్ లు సృష్టిస్తే కఠిన చర్యలు చేపడతామని కూసుమంచి ఏడిఏ యం. సతీష్ హెచ్చరించారు. బుధవారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు కూసుమంచి ఏడిఏ యం. సతీష్, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్, స్థానిక మండల వ్యవసాయ అధికారి యం. రాధ ఆధ్వర్యంలో ఎరువుల డీలర్ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కూసుమంచి ఏడిఏ యం. సతీష్ మాట్లాడుతూ రైతుల అవసరాల మేరకు యూరియా అందించాలని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఎరువుల స్టాక్ రిజిస్టరు, స్టాక్ బోర్డు, రైతు వారి సేల్స్ రిజిస్టరు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. ఎక్కువ ధరకు ఎవరైనా అమ్మినట్టు కానీ యూరియాతో పాటు వేరే ఏదైనా లింకు పెట్టి అమ్మినా కేసులు నమోదు చేస్తామని ఆయన చెప్పారు. అంతకు ముందు నేలకొండపల్లి లోని పలు ఎరువుల దుకాణాలను స్థానిక మండల వ్యవసాయ అధికారి యం. రాధ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అరవింద్, ధాత్రి, వివిధ ఎరువుల దుకాణాల డీలర్ లు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత.!

తిరుమలాయపాలెం, ఆగష్టు 20(ప్రభాత వార్త



తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి వ్యక్తిగత సహాయకులు తంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎంఆర్ఎఫ్ నిరు పేదలకు వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా. శివరామకృష్ణ, మాజీ జెడ్పిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం. శ్రీను, మాజీ ఎంపీపీలు కొప్పుల. అశోక్, బోడ. మంగీలాల్ నాయక్, సుబ్లేడు గ్రామం మాజీ ఉపసర్పంచ్ బత్తుల. వెంకటనారయణ, మండల నాయకులు ఉన్నం. రాజశేఖర్, కాంగ్రెస్ యువజన నాయకులు గుగులోతు. సురేష్, మెట్టు. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణం యజమాని పై కేసు నమోదు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు

నేలకొండపల్లి, ఆగష్టు 20 (ప్రభాతవార్త) :
నేలకొండపల్లి లోని ఒక ఎరువుల దుకాణం యజమాని పై బుధవారం ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడి చేసి కేసు నమోదు చేసారు. నేలకొండపల్లి మండలం లోని వివిధ ఎరువుల దుకాణాల పై టాస్క్ ఫోర్స్ పోలీసులు విస్తృతంగా దాడులు చేశారు. రైతులకు అవసరమైన యూరియాను ఆసరాగా చేసుకుని ఇతర పురుగు మందులు కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామని స్థానిక గ్రామ పంచాయతీ ఎదురుగా ఉన్న ఎరువుల దుకాణం యజమాని ఒకరు షరతులు విధిస్తున్నారని కొందరు రైతులు చేసిన ఫిర్యాదు మేరకు సదరు ఎరువుల దుకాణం పై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేసారు. ఎరువుల దుకాణాల యజమానులు ఎవరైనా రైతులను ఇబ్బందులు పెడితే వారి పై చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

# ప్రైవేట్ ఆసుపత్రులు గీత దాటితే చర్యలు తప్పవు





**కలెక్టర్ అనుదీప్**

**ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి**

**ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

**ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఒకే చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్దతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు. ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హోమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతరం ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్టాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## ఆగస్టు 28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్**

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 20, ప్రభాత వార్త :**
ఆగస్టు 28 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ, 5వ,8వ తరగతులలో మిగిలిపోయిన సీట్లలో ప్రవేశం కొరకు కోయ, గోండు, నాయకపోడు, తదితర గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో మిగిలిన సీట్లలో ఖమ్మం జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రవేశం అందిస్తున్నామని, 3వ తరగతిలో మిగిలిన (4) సీట్లు, 5వ తరగతిలో (2) సీట్లు, 8వ తరగతిలో మిగిలిన (2) సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆగస్టు 30న ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన ఐటీడీఏ భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను తరగతి వారీగా లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతాల్లో లక్ష యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు. దరఖాస్తుకు కుల, నివాస ధృవీకరణ పత్రం, గత సంవత్సరం చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు జత చేయాలని, ఆసక్తి గలవారు ఆగస్టు 28 న సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నెంబర్ ఎస్ 30 సమీకృత జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులను సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి ఎంపీడీవో గా పి శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

**కారేపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త**



సింగరేణి ఎంపీడీవో గా పొన్నూరు శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన ఎంపీడీవో సురేందర్ బదిలీపై వెళ్లగా ఇన్చార్జి ఎంపీడీవో గా ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ విధులు నిర్వహించారు. గతంలో సింగరేణి మండల ప్రజా పరిషత్ లో విధులు నిర్వహించిన శ్రీనివాసరావు పదోన్నతి పై ఎంపీడీవో గా వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గ్రామపంచాయతీలలో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తను వంతు కృషి చేస్తానన్నారు. వర్షాలు కురుస్తున్న క్రమంలో గ్రామపంచాయతీలో కార్యదర్శులు పారిశుధ్యం ఇతర అంశాలపై దృష్టి సారించాలన్నారు.

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**

**భూముల సర్వే పూర్తి చేసి భూ సేకరణ నోటిఫికేషన్ జారీ**

**నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 20, ప్రభాత వార్త :**
నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.!! కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం




3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి, ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు టైం లైన్ పెట్టుకొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్ జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు, ఈఈ బి. అర్జున్ డిప్యూటీ ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తూత నాగమణి చిత్రపటానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

**- రూ.5 లక్షల చెక్కును కుటుంబానికి అందజేసిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు**



కొత్తగూడెం, ఆగస్టు 20 – ప్రభాతవార్త:

జిల్లాలోని దమ్మపేట మండలం వడ్లగూడెంలో బుధవారం జరిగిన తెలంగాణ ఉద్యమకారిణి తూత నాగమణి దశదిన కర్మకు భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, దిండిగాల రాజేందర్, కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొని తూత నాగమణి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ కుటుంబానికి అందజేయమని పంపిన రూ.5 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పెంచాలి



కొత్తగూడెం, ఆగస్టు 20 – ప్రభాతవార్త:

కోల్ ఇండియా  మరియు సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పెంచాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ)ప్రధాన కార్యదర్శి డి.రాజాకు వినతి పత్రం అందించారు. బుధవారం గాజుల రామారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరుగుతున్న సిపిఐ నాలుగవ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు విచ్చేసిన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజాకు కోల్ ఇండియా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీం 1998 ప్రకారం కనీస పెన్షన్ రూ.1000 చెల్లిస్తున్నారు. పెన్షన్ పథకం ప్రవేశపెట్టి 27 సంవత్సరాలు గడిచిన కరువు భత్యంతో కూడిన పెన్షన్ చెల్లించకపోవడం బాధాకరం. కావున భారత కమ్యూనిస్టు పార్టీ  తరఫున కోల్ మైన్స్ పెన్షన్ స్కీం1998 చట్టాన్ని సవరించి బొగ్గు పెన్షనర్ల కు గౌరవప్రదమైన జీవితం కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్  వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)ఉప ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, ఉప ప్రధాన కార్య దర్శి కె.సారయ్య,కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సలహాదారులు దమ్మలపాటి శేషయ్య మరియు కె.వీరస్వామి వినతి పత్రం సమర్పించారు.

# పీడీఎస్‌యూ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి




కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 20 – ప్రభాతవార్త:

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఐ.ఎఫ్.టి.యూ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ... 1972లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అరాచకాలకు, ర్యాగింగ్, కుల వివక్షతకు వ్యతిరేకంగా నిలిచి పోరాడిన ఉస్మానియా అరుణతార కా..జార్జిరెడ్డి మరియు తన మిత్ర బృందంతో ఏర్పడిన ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షలాది మంది పేద విద్యార్థులకు అండగా నిలిచింది. శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపన కై కదులుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతూ అనేకమంది విద్యార్థులు తమ ప్రాణాలను ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం కొరకు త్యాగం చేశారు. వారి త్యాగంతో ఎరుపెక్కిన బిగిపిడికిలి జెండా నేటికీ విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూనే ఉంది.  ఈ క్రమంలోనే గత ఉద్యమాల సమీక్షకై, నూతన కర్తవ్యాలకై రాష్ట్ర మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరుపుకోబోతున్నది. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలను కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 16, 17 తేదీలలో జిల్లా కార్యవర్గం నిర్వహించుకోబోతున్నది. రాష్ట్రంలో విద్యారంగానికి మంత్రిని కేటాయించే పరిస్థితి కనబడటం లేదు. రాష్ట్రంలో విద్యార్థులకు అందాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ నేటికీ నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్ లోనే ఉన్నాయి. గురుకులాలలో విష ఆహారం తిని విద్యార్థులు మరణాలపాలవుతున్నారు. సంక్షేమ హాస్టల్స్, ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయగా మారాయన్నారు. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎన్నో ఉద్యమాలను నిర్వహిస్తున్న ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా మహసభను సెప్టెంబరు 16, 17 తేదీలలో నిర్వహించుకోబోతున్నది. ఈ మహాసభలో జిల్లా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, అదేవిధంగా జిల్లా మేధావులు, కార్మికులు, కర్షకులు అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేసి విజయవంతం చేయాలని వారుకోరారు.  ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వి. విజయ్.డి. అరుణ్. పల్లవి బి. ప్రశాంత్. సందీప్. శశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ

**- ఏరియాలో ఖాతాలు ప్రారంభించే కార్యక్రమం ప్రారంభం**



రుద్రంపూర్, ఆగస్టు 20 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమం పట్ల సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బాలరాం ఎంతో శ్రద్ధ చూపుతున్నారు. వారి మార్గదర్శకత్వంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హెచ్‌డీఎఫ్‌సీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లలో కాంట్రాక్టు ఉద్యోగుల జీత ఖాతాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.ఈ ప్రక్రియలో భాగంగా కొత్తగూడెం, సత్తుపల్లి గనులలో, విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల కోసం, వారి పని ప్రదేశాలకే బ్యాంకు సిబ్బందిని పంపించి ఖాతాలు ప్రారంభించే ఏర్పాట్లు చేస్తున్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, పీఎన్‌బీ బ్యాంకుల సిబ్బంది ప్రత్యక్షంగా అక్కడికి వచ్చి ఖాతా ప్రారంభ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 31వ తేదీ లోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొని, అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.సింగరేణి సంస్థకు సేవలు అందిస్తున్న పీఎన్‌బీ, హెచ్‌డీఎఫ్‌సీబ్యాంకులకు, సంస్థతో ఉన్న ఎంవోయూ ప్రకారం అందిస్తున్న సహకారం పట్ల కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పీవీ కాలనీలో వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ నిర్మించాలి

**రుద్రంపూర్, ఆగస్టు 20 – ప్రభాతవార్త:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేంరాజుకు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియాలోని పి.వి నరసింహారావు కాలనీ నందు వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ లను కట్టించాలని, ఐఎన్టియుసి యూనియన్ ద్వారా మెమొరాండం  అందజేయడం జరిగింది. అందుకు కొత్తగూడెం ఏరియా జీఎం సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారని తెలియజేశారు.

# యువత, విద్యార్థులు మత్తుకు బానిసలు కావొద్దు

**- అవగాహన సదస్సులో డీఎస్పీ రెహమాన్**

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 20 – ప్రభాతవార్త:



చదువుకొని ఉన్నత శిఖరాలను ఎక్కవలసిన యువత మత్తులో పడితే వారి జీవితం చిత్తవుతుందని. దేశ దశ దిశను మార్చే  శక్తి యుక్తులు విద్యార్థుల లోకం చేతిలోనే ఉందని దానిని మాదకద్రవ్యాలకు బానిసలై, ఆ మత్తులో ఒకరికి బానిసలు కావద్దని కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. బుధవారం రుద్రంపూర్ ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వినియోగం దానివల్ల ఏర్పడే దుష్పరిమాణాలు అనే అంశంపై కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నారని అందులో భాగంగా ఐటిఐలో ఏర్పాటు చేశామని అన్నారు. సమాజంలో జరుగుతున్న చెడుని ఆపడంలో విద్యార్థుల పాత్ర ఉంటుందని  ఎవరైనా డ్రగ్స్ వినియోగించిన, కొన్న ,అమ్మిన, తీసుకోమని ప్రోత్సహించిన, రవాణా చేసిన పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని చెప్పిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ఎన్నో ఆశలతో చాలామంది తల్లిదండ్రులు కూలినాలి పనులు చేస్తూ పిల్లల్ని చదివిస్తున్నారని వారికి నమ్మకాన్ని మమ్ము చేయొద్దని. మంచిగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని వాల్ పోస్టులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ ఇన్స్పెక్టర్ డి .ప్రతాప్, ఎస్సై కిషోర్, ఖాన్, ప్రిన్సిపల్  గోనెల రమేష్, కే శోభన్ బాబు, బి రాము, జాన్ బ్రోసరియో, బ్లూ కోర్టు సిబ్బంది రాజా ,వెంకటేశ్వర్లు, ఐటిఐ అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి.. ఎస్ఐ రమణారెడ్డి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 20 – ప్రభాతవార్త:



గణేష్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ లో పర్మిషన్ తీసుకోవాలని లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి సూచించారు. గణేష్ విగ్రహం ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ వెబ్‌సైట్ పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యుత్ శాఖ అనుమతితో మండపాల నిర్వాహకుల ఫోన్ నెంబర్లతో ఫ్లెక్సీ ఏర్పాటు, ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు.మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్‌లను వినియోగించాలన్నారు. గణేష్ దర్శనాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల వద్ద విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రతిరోజు పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారన్నారు.

## ఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు...

**- సత్తుపల్లిలో రెండు దుకాణాలపై కేసులు నమోదు..**

**సత్తుపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త :**

ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎరువుల దుకాణదారులు యూరియా ఎరువును ఎమ్మార్పీ రేట్లు కన్నా బస్తాకు 60 రూపాయలు అదనంగా అమ్ముతూ రైతులు పై ఆర్థిక భారం మోపుతున్నారని అట్టి దుకాణాలపై ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు సత్తుపల్లిలో ఎరువుల దుకాణాలపై ఆకస్మికంగా దాడులు జరిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించాలని ఉద్దేశంతో ప్రతి డివిజన్లో ఒక మండలాన్ని ఎంచుకొనిఎరువుల దుకాణాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈ ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారు. రైతులకు యూరియా ఎరువు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని దుకాణం దారులు యూరియాతోపాటు మిగతా మెగ్నీషియం గుళికలు, పొటాష్ తదితర వస్తువులు కూడా తీసుకోవాలని రైతులను ఇబ్బంది పెట్టడంతో యూరియా ఎంఆర్పీ రేటు కంటే బస్తాకుఅదనంగా 60 రూపాయలు వసూలు చేసి రైతులు పై ఆర్థిక భారం మోపుతున్నారని ఫిర్యాదులు అందుతున్నాయి. ఖమ్మం సిపి సునీల్ దత్తు ఆదేశాల మేరకు సత్తుపల్లి లోని దుకాణాల వద్దకు మారువేశాలలో టాస్క్ ఫోర్స్ అధికారులు వచ్చి యూరియా కొనుగోలు కోసం రేట్లు అడిగి ఎమ్మార్పీ రేట్ కంటే అదనంగా చెప్పడంతో వెంటనే వారు పోలీస్ స్టేషన్కు వచ్చి దుకాణదారులపై కేసులు నమోదుకు ఫిర్యాదు చేశారు. 45 కేజీలు యూరియా బస్తా ఎమ్మార్పీ రేటు రూ 26770లు కాగా దుకాణదారులు బస్తా 330 రూపాయలకు అమ్ముతున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించారు. సత్తుపల్లిలోని పార్థసారథి ట్రేడర్స్ దుకాణం, గంగారంలోని వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ దుకాణం లా పై టాస్ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేసి కేసులు నమోదు చేశారు.

**- రెండు ఎరువులు షాపులకి సోకాజ్ నోటీసులు**

**ఇచ్చాం: ఏడిఏ**

ఖమ్మం టాస్క్ ఫోర్స్ పోలీసులు మారువేశాల్లో వచ్చి సత్తుపల్లి ఎరువుల దుకాణాల్లో యూరియా ఎరువుల అమ్మకాలపై ఆరా తీసి ఎమ్మార్పీ రేట్లు కంటే బస్తాకు 60 రూపాయలు అదనంగా అమ్మి రైతుల పై ఆర్థిక భారం మోపుతున్నారని వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సత్తుపల్లి పార్థసారథి ట్రేడర్స్ దుకాణం కు, గంగారంలోని వెంకటేశ్వర ఎంటర్ప్రైజెస్ దుకాణంకు బుధవారం సోకాస్ నోటీసులు జారీ చేసినట్లు సత్తుపల్లి వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రభాతవార్తకు చెప్పారు. షోకాస్ నోటీసు కు రెండు రోజుల్లో జవాబు ఇవ్వాలని లేనిపక్షంలో ఎరువుల దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**- టీయుసి రాష్ట్ర అధ్యక్షులు**

**ఇల్లందు అర్బన్, ఆగస్ట్ 20, ప్రభాతవార్త:**



40 రోజులుగా సోలార్ కార్మికులకు పనిలేదు జులై 5,నుండి సోలార్ ప్లాంట్లో 29 మంది కార్మికులకు ఉపాధి లేదు కుండా చేసిన యాజమాన్యం, సోలార్ ప్లాంట్ ను కాపాడాలని సింగరేణి అధికారులను టీ యు సీ రాష్ట్ర అధ్యక్షులు యాకుబ్ షావాలి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో 12 సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచకుండా సింగరేణి అధికారులు కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు పెంచమని కోరితే జీవో లేదంటున్నారు. చట్టాలు ఉన్న వాటికి మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ పండుగ సెలవులు ఉన్న ఈ కార్మికులకు మాత్రం వర్తించవు సింగరేణిలో యదేచ్ఛగా కార్మికుల శ్రమను దోచుకొని ఇవాళ కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని వారన్నారు. ఈనెల 22న చలో హైదరాబాద్ ప్రజా భవన్ కి కార్మికులు తమ వ్యక్తిగత దరఖాస్తులు పట్టుకొని సింగరేణి వ్యాప్తంగా తరలివస్తున్నారని ఈ వ్యక్తిగత దరఖాస్తులకైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే జాప్యం లేకుండా జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సహాయ కార్యదర్శి వేముల గురునాథం రామకృష్ణ శ్యామ్,సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యాశాలలో సాధారణ ప్రసవాలు

**- వైద్యురాలు శృతి**

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 20:**



ప్రభుత్వ దవాఖానాల్లో గర్భిణులు, బాలింతలు,పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శృతి తెలియజేశారు. మండల పరిధిలోని జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు మాట్లాడుతూ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన దేవి అనే గర్భిణికి జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవం అయ్యిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లుగా తెలియజేశారు. మాతా శిశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం వసతులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. పాండురంగాపురం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

**పినపాక, ప్రభాతవార్త, ఆగస్టు 20:**



నియోజవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు బుధవారం మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల పరిధిలోని పొట్లపల్లి మల్లారం గ్రామపంచాయతీలో 62 లక్షల రూపాయలతో నిర్మించిన 13 సిసి రోడ్లను ఆయన స్థానిక ప్రజలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే నేరుగా తనను సంప్రదించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని మల్లారం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు శాఖమూడి క్రిష్టయ్య (లేట) సతీమణి శాఖమూడి వెంకట్రావమ్మ అనారోగ్యంతో బుధవారం అందించగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాథం,మండల సీనియర్ నాయకులు, యువజన నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో సునీల్ శర్మ,ఎంపిఓ వెంకటేశ్వరరావు, పలు శాఖలకు సంబందించిన అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## దబ్బనూతుల యూత్ ఐకాన్ ఆధ్వర్యంలో ట్యూషన్ ప్రారంభం

**- ప్రారంభించిన సిఐ అశోక్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**



దుమ్ముగూడెం మండలంలోని ఎంపీయూపీఎస్ పాఠశాలలో బుధవారం నాడు దబ్బనూతుల యూత్ ఐకాన్ ఆధ్వర్యంలో సిఐ అశోక్ ముఖ్య అతిథిగా ఆయన చేతుల మీదుగా స్కూల్ పిల్లలకు ప్రతి రోజూ సాయంత్రం పూట ట్యూషన్ చెప్పడాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ అశోక్ మాట్లాడుతూ... పాఠశాల వాతావరణాన్ని విద్యా బోధన విధానాన్ని ఆయన పరిశీలించి ఉపాధ్యాయుడు బాబూరావుని అభినందించారు. ఎక్కువ మంది యువత చెడు దారిలో నడిచే ఈ రోజుల్లో దబ్బనూతుల యువత మాత్రం మంచి దారిలో నడుస్తూ మంచిని ప్రేరేపిస్తూ మానవతా విలువల్ని పెంపొందించే విధంగా నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. పిల్లలకి ట్యూషన్ చెప్పించడం వల్ల వారిలో చదువు మీద సబ్జెక్టు మీద పట్టు దొరుకుతుంది అని అభిప్రాయపడ్డారు.నా జీవితాంతం దబ్బనూతుల యూత్ ఐకాన్ చేసే సేవా కార్యక్రమాలకి నా సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయి అని వారికి మాట ఇచ్చారు.తదనంతరం బండలూరు ఫౌండేషన్ వారి సహకారంతో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు.గ్రామస్తులు కూడా యువకులు చేసే ప్రయత్నాన్ని ప్రశంసిస్తున్నారు. ఈ ట్యూషన్ కి సిఐ అశోక్ పేరు పెట్టడం ప్రత్యేకమైన విశేషం. ఈ కార్యక్రమంలో దబ్బనూతుల యూత్ ఐకాన్ ఫౌండేషన్ ఫౌండర్ సోందె నర్సింహారావు, సభ్యులు నాగరాజు,తామ రాజు, అడ్వకేట్ మహేష్, దబ్బనూతుల యువత, అతిథులు బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు శ్యామల రవివర్మ,ఉప వ్యవస్థాపకుడు కణితి రాజు, పాల్వంచ నుండి ప్రైవేటు స్కూల్ చైర్మన్ ముర్తాజ్ అలీఖాన్, టీచర్ బాబూరావు, ట్యూషన్ టీచర్ శ్రావణి, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి..

**ఇల్లందు, ఆగస్ట్ 20, ప్రభాతవార్త:**



మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కూరగాయల మార్కెట్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్ లోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ ఎంతో సేవ చేయడం జరిగిందని కొనియాడారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదళ్లపల్లి అనసూయ, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు సుదర్శన్ కోరి, జాఫర్, పింగళి నరేష్, తాటి భిక్షం, పాయం స్వాతి, కిన్నెర నర్సయ్య, భాధవత్ సరోజ, పూనెం మధు, వచ్చా వెంకన్న, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.